prajathapana.com

News that matters



పవిత్రత లోపించిన ఆలోచన, అపవిత్రమైన కార్యంతో సమానమైనదే. కోరికల్ని అదుపు చేస్తే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చు. లైంగిక శక్తిని ఆధ్యాత్మిక మార్గంలోకి మరల్చండి.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 43 మంగళవారం 28 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

# ఏప్రిల్ 8న ప్రధాని హైదరాబాద్‌కు మోదీ

**ప్రజాతపన , న్యూఢిల్లీ :**



ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన తేదీ ఖరారు అయింది. ఏప్రిల్ 8న ప్రధాని హైదరాబాద్‌కు రానున్నారు. ఆ పర్యటన సందర్భంగా కొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి మధ్య నడపాలని భావిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నడిచే రెండో వందేభారత్ రైలు ఇది. అదే సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ రెండు కార్యక్రమాల కోసం రైల్వే శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.తెలుగు రాష్ట్రాల మధ్య, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడవనున్న రెండో వందేభారత్ రైలును సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడపాలని నిర్ణయించారు. ఈ మార్గంలో ఇప్పటికే ట్రయల్ రన్ కూడా పూర్తయింది. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ఉన్న మూడు రైలు మార్గాల్లో వందేభారత్ రైలును ఏ రూట్‌లో నడపాలనే దానిపై అధికారులు అధ్యయనం చేసి ఖరారు చేశారు. అందులో బీబీనగర్, ఖాజీపేట, విజయవాడ మీదుగా రైలును నడపడంపై అధ్యయనం చేశారు. ప్రస్తుతం నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ నడుస్తున్న మార్గంలోనే ఈ వందేభారత్ రైలును నడపాలని రైల్వే అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్- బీబీనగర్, నల్గొండ, గుంటూరు, తెనాలి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి మీదుగా తిరుపతికి నడపాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇదే సమయంలో పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం మీదుగా ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి మీదుగా నడపేలా కూడా అధికారులు సర్వే చేశారు. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ నడుస్తున్న రూట్‌లో ఈ వందేభారత్ రైలును పిడుగురాళ్ల వరకు నడిపి, అక్కడి నుంచి శావల్యాపురం వైపు మళ్లించే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు, సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దాదాపు 12 గంటలదాకా సమయం పడుతోంది. అదే వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 6 నుంచి 7 గంటలలోపునకే ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉంది. జనవరి 15న రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభించిన సికింద్రాబాద్ - విశాఖపట్నం వందేభారత్ రైలు విజయవంతంగా నడుస్తోంది. ఈ రైలు రాకతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం దాదాపు 4 గంటల దాకా తగ్గింది.



# దడ పుట్టిస్తున్న కొత్త వేరియంట్

**ప్రజాతపన , ముంబై :**

దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 1590 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనా విజృంభిస్తుండటంతో కేంద్రం సర్కార్ అలెర్టయింది. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు పరీక్షలు, ట్రాకింగ్, చికిత్స, వ్యాక్సినేషన్‌పై దృష్టి సారించాలని రాష్ట్రాలకు సూచించింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ దడ పుట్టిస్తోంది. ఇప్పటివరకూ వైరస్ మ్యుటేషన్ 216 సార్లు జరిగినట్లు నిపుణులు గుర్తించారు. ఎప్పటికప్పుడు వైరస్ వెర్షన్ మార్చుకొని కొత్త వేరియంట్‌గా రూపాంతరం చెందుతోంది. ఈ కొత్త వేరియంట్‌ను జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా గుర్తిస్తూ రాష్ట్రాలను అప్రమత్తం చేస్తోంది కేంద్రం అయితే, ఇప్పటివరకూ రూపాంతరం చెందిన అన్ని వేరి యంట్లపై కోవిడ్ వ్యాక్సిన్ ప్రభావంతంగా పని చేస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండ వీయా వెల్లడించారు. అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే కరోనా కొత్త వేరి యంట్‌పై

(మిగతా 2లో)

# ప్రయాణికుల అందుబాటులోకి ఏసీ స్లీపర్ బస్సులు

**ప్రజాతపన , హైదరాబాద్ :**



హైదరాబాద్ టీఎస్ఆర్టీసీ తొలిసారిగా ప్రయాణికుల కోసం ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రైవేటు బస్సులకు దీటుగా ఆధునిక హంగులతో కూడిన 16 ఏసీ స్లీపర్ కోచ్ బస్సులను ప్రవేశపెట్టింది. ఈ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా (నామకరణం చేసింది. సోమవారం ఈ కొత్త బస్సులను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,

(మిగతా 2లో)



# రాజకీయాల్లోకి సుష్మాస్వరాజ్ కుమార్తె

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

కేంద్ర మాజీమంత్రి దివంగత సుష్మాస్వరాజ్ కుమార్తె మన్సూరి స్వరాజ్ సోమవారం రాజకీయ రంగప్రవేశం చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి అయిన సుష్మాస్వరాజ్ వారసురాలిగా ఆమె బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్ గా నియమితులయ్యారు. విద్యాధికురాలైన బన్సూరి స్వరాజ్ వార్ విక్ యూనివర్సిటీలో? ఇంగ్లీషు సాహిత్యంలో డిగ్రీ చదివారు. అనంతరం ఈమె లండన్ బీపీపీ లా స్కూలులో న్యాయవిద్యను అభ్యసించారు.బారిస్టర్ లా పూర్తి చేసిన బన్సూరి ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో మాస్టర్స్ చేశారు. రియల్ ఎస్టేట్, టాక్స్, అంతర్జాతీయ వాణిజ్య ఆర్బిట్రేషన్లు, క్రిమినల్ కేసులను వాదిస్తున్న బన్సూరి హర్యానా రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్‌గా కూడా పనిచేస్తున్నారు. సుష్మా స్వరాజ్ వారసురాలిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన బన్సూరి స్వరాజ్ వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగుతారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ప్రజాతపన , న్యూఢిల్లీ :**

వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తు విషయంలో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ అధికారిని మార్చాలని ధర్మాసనం ఆదేశించింది. స్టేటస్ రిపోర్టులో ఎలాంటి పురోగతి లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తించింది. కేసును ఇంకా ఎంత కాలం విచారణ చేస్తారని, హత్యకు గల ప్రధాన కారణాలు, ఉద్దేశాలు బయటపెట్టాలని

(మిగతా 2లో)

# ఏప్రిల్ 1 నుండి నడకమార్గాల్లో ప్రయోగాత్మకంగా దివ్యదర్శనం టోకెన్లు



**- వేసవి రద్దీ నేపథ్యంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యం**

**- బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు తగ్గించాలని విఐపిలకు విజ్ఞప్తి**

**- మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**

**ప్రజాతపన , తిరుమల**

భక్తుల కోరిక మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా వారం రోజుల పాటు అలిపిరి మార్గంలో 10 వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో 5 వేల దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామని, ఆ తరువాత భక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి వెల్లడిరచారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ మీడియా సమావేశం నిర్వహించారు. తిరుమలలో రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను తెలియజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.- ఏప్రిల్ 15 నుండి జులై 15వ తేదీ వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, రూ.300/‘ దర్శన టికెట్లు తగ్గించనున్నాం.- ఈ మూడు నెలల పాటు విఐపిలు సిఫారసు లేఖలను తగ్గించాలని కోరడమైనది.- తద్వారా సామాన్య భక్తులు శ్రీవారి దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుంది.- ఆలయ మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో భక్తులకు కాళ్లు కాలకుండా కూల్ పెయింట్ వేస్తాం.- తిరుమలలో 7500కు

# దక్షిణాఫ్రికాలో ఉగాది ఉత్సవాలు

**ప్రజాతపన**

దక్షిణాఫ్రికాలోని జొహానెస్‌బర్గ్ నగరంలో ప్రవాసాంధ్రులు ప్రతీ ఏటా ఘనంగా జరుపుకొనే ఉగాది ఉత్సవాలు ఈసారి కూడా పచ్చదనం వాకిట్లో, తెలుగువెలుగుల జిలుగుల్లో ఆహ్లాదంగా, కన్నులపండువగా జరిగాయి. ఆశ(ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అఫ్ సౌతాఫ్రికా) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అక్కడి తెలుగువారు భారీగా హాజరయ్యారు.

నల్లసూరీడు నెల్సన్ మండేలా నడయాడిన ఈ నేలలో ప్రవాస తెలుగువారు దాదాపుగా పదివేల వరకు ఉంటారని అంచనా. సొంతనేలను విడిచి వేళ్ళ మైళ్ళ దూరంలో ఇక్కడ ఉన్నా పండగలకుపబ్బాలకు వందలమంది కలుసుకుని ఆనందంగా గడిపే సంస్కృతిని ఇక్కడి తెలుగువారు అలవర్చుకున్నారు.

ఆ ఒరవడిలో ప్రతి ఏటా అందరూ కలిసి జరుపుకునే పండగల్లో ఉగాది ఒకటి. శోభకృత్ ఉగాది వేడుకలు శోభాయమానంగా జరిగాయి. సంప్రదాయ వస్త్రధారణతో వందలాదిగా హాజరైన జనంతో తెలుగుదనం వెల్లివిరిసింది. చిన్నారుల, స్త్రీల ఆటపాటలతో వసంతం విరబూసినట్లయ్యింది. మరీముఖ్యంగా యువతీయువకులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆహుతులను ఉర్రూతలూగించాయి. తెలుగు వారికే సొంతమైన ప్రత్యేక వంటకాలు ఈ వేడుకకు మరింత వన్నె తెచ్చాయి.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కాన్సులెట్ జనరల్ అఫ్ ఇండియా ప్రసంగిస్తూ ఈ తరానికి మన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుచేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను శక్తి వంచన లేకుండా చేస్తున్న "ఆశ" బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.









అధ్యక్షుడు రాజు జయప్రకాశ్ మాట్లాడుతూ ఆశ చేస్తున్న బ్రెస్ట్ కాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్, కష్టసమయములో ఆంధ్రరాష్ట్ర తుఫాను భాదితులకు 'ఆశ' అందించిన సహాయ సహకారాలను, అన్నం పెట్టే పేద రైతు శ్రమ గుర్తించి 'ఆశ' అందిస్తున్న చేయూతని వినమ్రంగా వివరించారు. అనేక సందర్భాల్లో భాదితులకు అండగా నిలబడ్డ క్షణాలని గుర్తుచేసి సభ్యుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

నెలరోజుల ముందునుంచీ నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన వారందరికీ బహుమతుల ప్రదానం జరిగింది. దక్షిణాఫ్రికాలోని తెలుగు ప్రజలను కలుపుతూ తెలుగు సంస్కృతిని చాటిచెప్పేందుకు ఆశ చేస్తున్న కృషిని అక్కడివారు అభినందించారు.

ఇంతే ఆనందంగా, ఇంతకన్నా గొప్పగా ఇకముందు సేవా కార్యక్రమాలు జరుగుతాయని ఆశ బృందం పేర్కొంది. దేశాలు దాటినా కన్నభూమి కన్నీళ్లను తుడుస్తూ ఎన్నో బ్రతుకుల్లో కొత్త ఆశ పుట్టిస్తున్న "ఆశ" స్ఫూర్తిని పలువురు వక్తలు మనః పూర్తిగా మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు, చైర్మన్ లతో పాటు కార్యవర్గ సభ్యులు, వాలంటీర్లు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మహాభారత సహస్రబ్ది ఉత్సవాలు

**ప్రజా తపన. మైసూరు**



మైసూర్ లోని కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగం మరియు తెలుగు సాంస్కృతిక సమితి సంయుక్తంగా నిర్వహించిన మహాభారత సహస్రబ్ది ఉత్సవాలు కావేరి ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగులో మహాభారత రచనకి శ్రీకారం చుట్టి వేయి సంవత్సరాలు పుట్టిన సందర్భంగా తెలుగు సాంస్కృతిక సమితి మరియు తెలుగు విభాగం వారు సంయుక్తంగా ఈ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమం కి ముందుగా వీధుల రాంప్రసాద్ గారు అతిధులను వేదిక మీదకు









ఆహ్వానించారు. అతిథులు అందరూ వేదిక మీదకు రాగానే ప్రార్థన గీతాన్ని ఆలపించారు , తదనంతరం వేదిక మీద పెద్దలందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలందరినీ పేరుపేరునా తెలుగు శాఖాధిపతి ఆచార్యంగా నాయుడు గారు పేరుపేరునా పరిచయం చేస్తూ ఆహ్వానంపలికారు. వీరు మహాభారత సహస్రాబ్ది ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. నేటి ఆధునిక యుగంలోని యువత ఏ విధంగా పెడదారిన పడుతున్నారో ఈ సందర్భంగా గుర్తు చేశారు. తదనంతరం హైదరాబాద్ నుంచి విచ్చేసిన డాక్టర్ ఆర్ వి ఎస్ ఎస్ అవధానులు గారు మహాభారత ప్రాశస్త్యం గురించి విఫలంగా విశదీకరించారు. నన్నయ కాలం నాటి తెలుగు పరిస్థితులను, భాషా ఔన్నత్యాలను కొనియాడారు. తెలుగు భాషకు డిజిటలైజ్డ్ చేసిన విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. 45 ఏళ్లకు ముందే వేదాలను డిజిటల్ రూపంలో తీసుకురావడానికి ఆయన శ్రమించిన తీరును అందరు పంచుకున్నారు. తెలుగు కీబోర్డ్ తయారు చేయడంలో తన వంతు పాత్రని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలుగుతోపాటు హిందీ ని కూడా కీబోర్డ్ తయారు చేయమని అప్పటి గవర్నర్ శంకర్ దయాల్ శర్మ గారు కోరారు. మహాభారతం నేటి కాలానికి కూడా నిత్య నూతనంగా ఉండడానికి కారణం లోని మానవీయ విలువలే కారణం అని తెలియజేశారు. మనిషి నేను ధనం పట్ల ఆకర్షితుడే ధనం వెంట తిరుగుతూ విలువలను మరచిపోతున్నాడని ఆవేదన చెందారు. తర్వాత ప్రసంగించిన శతాధిక గ్రంథకర్త అయిన ఆర్ వి ఎస్ సుందరం గారు కళళె వీరరాజు గారి వచన మహాభారతాన్ని, అన్నయ్య మహాభారతాన్ని రెండిటిని ఒక ప్రత్యేకమైన రచనలుగా గుర్తు చేశారు. రాజమండ్రిలో నీతికి కన్నడ మాట్లాడే ప్రజలు ఉన్నారని ఆయన తెలియజేశారు. గృహ గంధం మన తెలుగులో మహాభారతం వచ్చిందని వివరించారు. నంజను గూడు రాజమండ్రి నగరాలను వీరి ప్రసంగంలో గుర్తుచేసుకున్నారు.

ఆర్. ఐ. ఈ లో పనిచేస్తున్న ఆచార్యులు పి.ఆర్ హరినాథ్ గారు విరాటపర్వం నాటకీయత అనే అంశం గురించి చాలా ఆకర్షణీయమైన విషయాలను ప్రస్తావించారు. విరాట పర్వ ఘట్టాన్ని భావు కథ, కాముకథ, భావికత, జరిగిన కథ ,అనే విషయాలుగా వింగడించుకుని వాస్తవికత రూపంలో పాఠకులకు అందించారు. చిన్నారుల భారత పద్యపఠనం సభికులను ఆకట్టుకుంది. కాకినాడలోని ప్రభుత్వ కళాశాలలో తెలుగు అధ్యాపులుగా పనిచేసి నివృత్తి పొందిన శ్రీమతి శారద కుమారి గారు ఉద్యోగపర్వం రాయభారాలు అనే అంశం గురించి సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. తదనంతరం తెలుగు తల్లికి విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ సాహితీ వ్యక్తులకు ప్రతి ఏటా తెలుగు సాంస్కృతిక సమితి వారు అందించే తెలుగు కోయిల పురస్కారాన్ని ఆర్వి.ఎస్.ఎస్ అవధానులు గారికి ప్రధానం చేశారు. తెలుగు తల్లికి విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ సాహితీవేత్తలకు ఈ బిరుదును ప్రధానం చేస్తుంటారు. ఈ పురస్కారం లభించడం పట్ల ఆర్ వి ఎస్ ఎస్ గారు తన ఆనందాన్ని సభకు కాసేపు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి కృష్ణారెడ్డి గారు ఉపాధ్యక్షులు బాపూజీ గారు సెక్రెటరీ డివిఎస్ఎన్ శ్రీనివాస్ గారు ఈసీ మెంబర్లు వేదుల రాంప్రసాద్ గారు విశ్వనాథ్, కిరణ్ దొరస్వామి రాజు గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి దోహదపడ్డారు. ఈ సందర్భంగా తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు, సభ్యులు అందరూ కలిసి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహణకు అవకాశం కల్పించిన తెలుగు శాఖ అధిపతి గారైన ఆచార్య ఎం. రామనాథం నాయుడు గారిని ఈ సందర్భంగా తెలుగు సాంస్కృతిక సమితి సభ్యులు, వేదిక మీద ఉన్న పెద్దలందరూ కలిసి ఘనంగా సన్మానించారు. సభకు విచ్చేసిన అందరూ తెలుగు రుచులను ఆస్వాదించారు. డా.చక్రవర్తి వందన సమర్పణ చేశారు.

# తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార విజేత ఘట్టమరాజు

**ప్రజాతపన**



సుప్రసిద్ధ విమర్శకులైన ఘట్టమరాజు అశ్వత్థనారాయణకు మార్చి 28న మధ్యాహ్నం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం యన్. టి. ఆర్. కళా మందిరంలో 2020కి గాను కీర్తి పురస్కారం ప్రదానం చేయబడుతుంది. తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగబోయే ఈ కీర్తి పురస్కారల ప్రదానోత్సవంలో పిల్లల మర్రి వేదవతి – జగన్నాథం కీర్తి పురస్కారం ప్రధాన అతిథి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొ. డి. రవీందర్ ఘట్టమరాజుకు అందజేయ బోతున్నారు.ఈ సభకు తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులైన ప్రొ. తంగెడ కిషన్ రావు అధ్యక్షత వహిస్తారు. గత నలభైఐదు సంవత్సరాలుగా తెలుగు సాహిత్య విమర్శనా రంగంలో అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్న ఘట్టమరాజు అనంతపురంలో పుట్టి పెరిగారు. ఈయన 'ఆలిచిప్పలు- ఆణిముత్యాలు' (జానపద గేయ సంకలనం) అనంతరాగం (రాళ్ళపల్లి వారి అభినందన గ్రంథం, రాళ్ళపల్లి పీఠికలు) రాళ్ళపల్లి సాహిత్య సంగీత వ్యాసాలు, 'వదరుబోతు' వ్యాస సంకలనం మొదలైన పాండిత్య పూర్ణమైన గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. అంతేకాకుండా తెలుగు-హిందీ, తెలుగు కన్నడ తులనాత్మక సాహిత్య క్షేత్రంలో నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారు. గత యాభైఐదు ఏళ్లుగా బెంగళూరులో వుంటూ తెలుగు భాషా సాహిత్య సేవకు అంకితమైన తమదైన కృషి చేస్తున్న సాహిత్య విమర్శకుడీయన. తెలుగు సాహిత్య కృషీవలునిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో పేరు మోసిన ఘట్టమరాజు అశ్వత్థనారాయణ గారు ఈ సందర్భంగా అభినందనీయులు.

# విద్యతో ఉపాధిలేని యువత సర్వే

**ప్రజాతపన**

బాలయేసు డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కొటిపి పంచాయితీ ఇస్లాంపురం గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవరోజు "అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలేని యువత సర్వే" కార్యక్రమం ప్రిన్సిపాల్, ప్రోగ్రాం అధికారి పర్యవేక్షణలో జరిగింది. భారతీయ యువజన మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం గ్రామంలోని ప్రతి ఇంట్లో సర్వే తేదీ నాటికి 15-29 సంవత్సరాల వయస్సు ఉన్నవారు కుటుంబంలో పదవ తరగతి నుండి ఉన్నత విద్య వరకు చదివి, సాధారణ ఉద్యోగం లేని సభ్యులు ఎంతమంది ఉన్నారో తెలుసుకునే 33 ప్రశ్నలను వాలంటీర్లు పల్లెలోని యువతను అడిగి



వివరాలను సేకరించారు. ఇచ్చిన ప్రశ్నాపత్రం ఆధారంగా సేకరించిన సమాచారాన్ని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్. విభాగానికి సమర్పించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ రెడ్డి, ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ తెలిపారు. ఇందులో అధ్యాపకులు రఘు, హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దడ పుట్టిస్తున్న కొత్త వేరియంట్

(మొదటిపేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 10, 11 తేదీల్లో మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్‌మెంట్‌తో పాటు మందులు, ఐసీయూ సదుపాయాలు, పడకలు, వైద్య పరికరాలు, మెడికల్ ఆక్సిజన్ లభ్యత వంటి వివరాలపై అన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య కేంద్రాలు ఈ మాక్‌డ్రిల్‌లో పాల్గొనాలంటూ కేంద్రం, ఐసీఎంఆర్ ఉమ్మడిగా అడ్వైజరీని జారీ చేశాయి. అయితే కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కేసుల సంఖ్య భారీగా పెరుగుతున్నాయి. తాజాగా కరోనాతో ఆరుగురు చనిపోవడంలో కలకలం రేపుతోంది.కరోనా విషయంలో నిర్లక్ష్యం వద్దని, క్రియాశీలకంగా రాష్ట్రాలు వ్యవహరించాలని కేంద్రం కోరింది. ఈ వ్యాధి కారణంగా ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య, మరణాల సంఖ్య తక్కువే ఉన్నప్పటికీ తీవ్రతను తగ్గించేందుకు మాస్కులు ధరించడంతో పాటు అన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరముందని కేంద్రం పేర్కొంది.

# ప్రయాణికుల అందుబాటులోకి ఏసీ స్లీపర్ బస్సులు

(మొదటిపేజీ తరువాయి)

టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరుల సమక్షంలో ఈ బస్సును టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.కర్ణాటకలోని బెంగళూరు, హుబ్బళ్లి; ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, తిరుపతి; తమిళనాడులోని చెన్నై తదితర ప్రధాన మార్గాల్లో నూతన ఏసీ స్లీపర్ బస్సులను టీఎస్ఆర్టీసీ నడపనుంది. 12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో మొత్తం 30 బెర్తులు ఉంటాయి. ఈ బస్సుల్లో ఉచిత వై-ఫై సదుపాయం అందుబాటులో ఉంది. మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ ఉంటుంది. ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యూరిటీ కెమెరాలతో పాటు రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా సైతం అందుబాటులో ఉంది.అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం (ఎఫ్‌డీఏఎస్) ఏర్పాటు చేశారు. బస్సులో మంటలు చెలరేగితే వెంటనే ఇది అప్రమత్తం చేస్తుంది.ఇక ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా ఉంది. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు గాను ఆర్టీసీ ఇటీవలే 630 కొత్త సూపర్ లగ్జరీ బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 8 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ 4 బస్సులను ప్రవేశపెట్టింది నూతనంగా ప్రారంభించిన ఈ బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు.

# వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

ధర్మాసనం ఆదేశించింది. 'విచారణ చేసే అధికారిని మార్చండి లేదా ఇంకో అధికారిని నియమించండి' అని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ రిపోర్టు మొత్తం చదివామని ధర్మాసనం చెప్పింది. కేసు అంతా రాజకీయ దురుద్దేశంతో కూడినదే అని రిపోర్ట్‌లో రాశారని న్యాయమూర్తి చెప్పారు. మెరిట్స్ మీద ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. సీబీఐ డైరెక్టర్ నుంచి తగిన ఆదేశాలు తీసుకోవాలని సూచించింది. ఆ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ఈ హత్య కేసులో ఏ - 5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులసమ్మ పిటిషన్ వేశారు. దర్యాప్తు వేగంగా జరగడం లేదని, దర్యాప్తు అధికారిని మార్చాలని కోరుతూ తులసమ్మ పిటిషన్‌లో కోరారు. గత సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేయగా, దర్యాప్తు పురోగతిపై సీల్డ్ కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. దీంతో దర్యాప్తు పురోగతి, పూర్వాపరాల విషయాలపై నివేదిక దాఖలు చేసినట్లు సమాచారం. దర్యాప్తు అధికారి సక్రమంగానే విచారణ చేస్తున్నారని గత వారం సుప్రీంకోర్టుకు సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ తెలిపారు. గత సోమవారం వాదనల సందర్భంగా వివేకా హత్య కేసు దర్యాప్తు ఎందుకు పూర్తి చేయడం లేదని కోర్టు సీబీఐని ప్రశ్నించింది.

## ఏపీలో మళ్లీ ఉపఎన్నికలు...?

**విజయవాడ :**

శాసన సభ్యుల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల అంశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపలనకు కారణం అయ్యింది. అందులో భాగంగానే 24గంటల్లోనే సస్పెండ్ చేశారు. ఆ తరువాత కూడ ఆ నలుగురి పై కఠిన చర్యలుతీసుకునే విధంగా, అనర్హత వేటు వేసేందుకు అవసరం అయిన అంశాలను పరిశీలిస్తున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారం పై ఇంతటితో ఆగిపోకూడదనే ఉద్దేశంలో జగన్ ఉన్నారని ప్రచారం జరుగుతుంది. అధికార పార్టీలో ఉంటూ, ప్రతిపక్ష పార్టీకి చెందిన అభ్యర్థికి ఓటు వేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇంకా కఠినంగా వ్యవహరించటం ద్వారా భవిష్యత్ లో ఇలాంటి పరిస్దితుల వైపు శాసన సభ్యులు వెళ్లాలన్నా కూడ భయపడే విధంగా చర్యలు ఉండాలని భావిస్తున్నారు.ఆ నలుగురు శాసన సభ్యుల పై అనర్హత వేటు వేసే అంశం పై కూడ పరిశీలన చేస్తున్నారని వైఎస్ఆర్ పార్టీ వర్గాల్లో ప్రచారం జోరు గా సాగుతోంది. అసెంబ్లి సాక్షిగా జరిగిన ఎమ్మెల్సీ కోటా ఎన్నికల్లో అదికార పార్టీకి చెందిన శాసన సభ్యులు క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారు. అయితే ఇదే అంశానికి సంబందించిన ఆదారాలు ఇప్పుడు కీలకంగా మారాయి. క్రాస్ ఓటింగ్ కు పాల్పడిన శాసన సభ్యులు పై అనర్హత వేటు వేయాలంటే, అందుకు సంబందించిన ఆధారాలు కూడా పకడ్బందీగా ఉండాలి. కేవలం మెక్కుబడిగా ఈ వ్యవహారాన్ని సాగదీయకుండా, అన్ని వైపుల నుండి అనర్హతకు అవసరం అయిన ఆధారాలను సేకరించటం ద్వారా ,భవిష్యత్ లో పోటీ చేయకుండా చర్యలు తీసుకునే విధంగా చర్యలు ఉండాలని భావిస్తున్నారని పార్టి వర్గాల్లో చర్చ జరుగుతుంది.క్రాస్ ఓటింగ్ కు సంబంధించిన ఆధారలు పూర్తిగా బయటకు తీసుకురాలేని పక్షంలో అందుకు ప్రత్యామ్నాయంగా అవసరం అయిన ఇతర అంశాల పై కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు ఆరా తీస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి అనర్హత అంశం...పై పార్టీ నాయకత్వం అంతగా శ్రద్ద చూపించలేదు.పార్టీ నుండి సస్పెండ్ చేయటం వరకే పరిమితం కాకుండా,ఇంకా ఎదైనా చర్య ఉండాలని భావించారు. అయితే అదే సమయంలో బీజేపి ప్రభుత్వం రాహుల్ గాంధీ పై వేటు వేసి అంశం తెర మీదకు రావటంతో,అదే అంశాన్ని పార్టీ నేతలు ఆ నలుగురు శాసన సభ్యులు పై కూడ ప్రయోగించాలనే ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు.పార్టీ నుండి సస్పెండ్ కు గురయిన ఆ నలుగురు శాసన సభ్యులు మరింత దూకుడుగా కామెంట్స్ చేస్తున్నారు. ఎమ్మెల్యేలకు జగన్ సరైన గుర్తింపు ఇవ్వడం లేదని, సీనియర్లను కనీసం గౌరవించే సంస్కృతి లేదని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నమస్కారానికి ప్రతి నమస్కారం కూడా చేయరని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి వద్ద ఉండే గౌరవ మర్యాదలు జగన్ వద్ద లేవన్నారు. నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనని, ఎమ్మెల్సీ ఇస్తామన్నారని, ఎమ్మెల్సీ అవకాశం తనకు వద్దని జగన్‌కు చెప్పానన్నారు. ఎవరో సలహాదారుల్ని ఎమ్మెల్యేలపై పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సలహాదారులు జగన్‌కు ఇచ్చే సలహాలు ఏంటని ఆయన అన్నారు. వైసీపీలో నుంచి 50 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. వైనాట్ 175 అనడానికి జగన్‌కు ఉన్న ధైర్యం ఏంటని నిలదీశారు. ఏదో బటన్లు నొక్కి అంతా బాగుందని అనుకుంటున్నారని,ఉద్యోగులకు జీతాలివ్వకపోవడం చాలా ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.

## ఎట్టకేలకు రాజమండ్రి బ్రిడ్జి మరమ్మత్తు పనులు

**రాజమండ్రి :**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి – కొవ్వూరు రోడ్డు కమ్ రైల్ బ్రిడ్జిపై హ్యాండ్ రైల్, ఫుట్ పాత్ ల మరమ్మత్తులు చేపట్టారు. దీంతో ఈ నెల 26న ఆదివారం బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేస్తున్నట్లు ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్ బీవీ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ కం రైల్ వంతెన హ్యాండ్ రైలింగ్, ఫుట్ పాత్ పనులను చేపట్టేందుకు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి, రైల్వే అధికారుల అభ్యర్ధన మేరకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ బీవీ రెడ్డి తెలియచేశారు. కావున మార్చి 26 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోడ్డు కమ్ రైల్ బ్రిడ్జి పై ఏ విధమైన వాహనాలు అనుమతించరని ప్రజలకు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకి ప్రజలు సహకరించాలని కోరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిలాల్లోని ప్రధాన రహదారి గోదావరి నదిపై కొలువుదీరిన రాజమండ్రి రోడ్ కం రైల్వే బ్రిడ్జి అత్యవసర మరమత్తులు కోసం గత ఏడాది అక్టోబర్ లో వారం రోజుల పాటు తాత్కాలికంగా మూసివేశారు. రోడ్ కం రైల్వే బ్రిడ్జికు సంబంధించి రిపేర్ పనులను ఆర్‌అండ్‌బీ, రైల్వే శాఖల ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. వంతెనపై రోడ్డు మార్గం, రెయిలింగ్ , ఫుట్ పాత్ పూర్తిగా దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మత్తు చేసేందుకు అప్పట్లో వాహనరాకపోకలు నిలిపివేశారు. ద్విచక్ర వాహనాలు, మోటార్ బైక్స్, కార్లు, ఆర్టీసీ బస్సులు ధవళేశ్వరం బ్యారేజ్ మీదుగా మళ్లించారు. లారీలు, భారీవాహనాలు, ప్రైవేట్ బస్సులు, కమర్షియల్ వాహనాల సహా ఇతర వాహనాలను కొవ్వూరు ? రాజమండ్రి 4వ వంతెన మీదుగా మళ్లించారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలను వేరుచేసే గోదావరి నదిపై రాజమండ్రి–కొవ్వూరు మధ్య భారీ వంతెనలు కనిపిస్తాయి. ఈ వంతెనలు ఉభయ గోదావరి జిల్లాల మధ్య రాకపోకలకు చాలా కీలకం. ఈ వంతెనల్లో ముఖ్యమైన వాటిల్లో రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి ఒకటి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద రోడ్ కమ్ రైల్వే వంతెనల్లో ఇది మూడో స్థానంలో ఉంది. 1970లో ఈ వంతెన నిర్మాణం ప్రారంభం కాగా... 1974 ఆగష్టు 16న అప్పటి భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ ఆహమ్మద్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ వంతెన పొడవు మొత్తం 4.1 కిలోమీటర్లుగా ఉంది. ఇందులో 2.8 కిమీ రైలు భాగం, 4.1 కిమీ రహదారి పొడవు ఉంటుంది. ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్‌లోని గ్రాఫ్టన్ బ్రిడ్జ్ మాదిరిగానే ఈ వంతెన సింగిల్ ట్రాక్ రైలు డెక్‌పై రోడ్డు డెక్‌ను కలిగి ఉంది. ఇది రాజమండ్రి గుర్తింపు పొందిన చిహ్నాలలో ఒకటి. ఈ వంతెనను ఇండియన్ రైల్వే, దక్షిణ మధ్య రైల్వే నిర్మించాయి. 1970లో ఈ బ్రిడ్జిని బ్రైత్‌వైట్, బర్న్ ఢ జెస్సోప్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, భారత్ హెవీ ఉద్యోగ్ నిగమ్ లిమిటెడ్‌కు చెందిన గ్రూప్ కంపెనీలు నిర్మించాయి.

## టెన్త్ పరీక్షలకు అంతా సిద్ధం

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 2,652 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు 4,94,620 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో 4,85,826 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, 8794 మంది ప్రైవేటు విద్యార్థులు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగే పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. కాంపోజిట్ కోర్సు, సైన్స్ పేపర్ల వ్యవధి ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 50 నిమిషాల వరకు ఉంటుంది. ఈ ఏడాది 11 పేపర్లకు బదులు ఆరు పేపర్లతోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే హాల్‌టికెట్లను ఆయా పాఠశాలలకు పంపించామని, అలాగే లోనూ వాటిని అందుబాటులో ఉంచినట్లు బోర్డు పేర్కొంది. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను కూడా మార్చి 24 నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఇప్పటికే హాల్‌టికెట్లు అందచేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. పరీక్షా కేంద్రాల్లో డీఈవోలు మౌలిక వసతుల పరిశీలన పూర్తి చేశారు. పరీక్షా సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల నియామకం, స్టోరేజీ పాయింట్లకు రహస్య సామాగ్రి పంపిణీ, అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్ష విధులకు నియమించిన సిబ్బందికి గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ పూర్తయింది.ఆరోగ్యశాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయనుంది. పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స కిట్‌లతో పాటు పరీక్షలు జరిగే అన్ని రోజులలో ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉండడనున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అందుబాటులో ఆర్టీసీ బస్సులను ఉంచారు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఏప్రిల్ 3న ఫస్ట్ లాంగ్వేజ్, 4న సెకండ్ లాంగ్వేజ్, 6న ఇంగ్లిష్, 8న మ్యాథమెటిక్స్, 10న సైన్స్ (ఫిజిక్స్, బయాలజీ), 11న సోషల్, 12న ఓరియంటెల్ పేపర్–1, ఒకేషనల్ కోర్సులు, 13 ఓరియంటెల్ పేపర్–2 పరీక్షలు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఇదిలా ఉంటే విద్యార్థులకు ఇచ్చే మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నపత్రం (బిట్ పేపర్)ను ఆఖరి 15 నిమిషాల్లోనే ఇవ్వాలని తెలిపింది. అంతేకాకుండా జనరల్ సైన్స్ పరీక్షలోని రెండు ప్రశ్నపత్రాలను ఒకేసారిగా కాకుండా నిర్దేశించిన సమయానికి విద్యార్థులకు విడివిడిగా ఇవ్వాలని పేర్కొంది. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలను ఆరు పేపర్లుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మోడల్ ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచిన సంగతి తెలిసిందే. ఈసారి 6 పేపర్లతోనే పరీక్షలు జరుగుతుండగా... ఇందులో రాత పరీక్షలకు 80 మార్కులు, ఫార్మటివ్ అసెస్మెంట్ కు 20 మార్కులు ఉంటాయి. అన్ని ఎగ్జామ్స్ కు 3 గంటలు, సైన్స్ కు మాత్రం 3.20 గంటల సమయం ఉంటుంది.

## విద్యుత్ భారం లేనట్టే

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ వినియోగదారులు గుడ్‌న్యూస్ చెప్పింది ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ).. ఇప్పట్లో వినియోగదారులపై విద్యుత్ బిల్లుల భారం ఉండబోదని స్పష్టం చేసింది.. 2023–24 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ టారిఫ్ వివరాలను ప్రకటించారు ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి.. ఆ వివరాల ప్రకారం ఈ ఏడాది విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి భారం ఉండబోదన్న మాట.. ఇక, ఈ సందర్భంగా జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. రైతులకు ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల సబ్సిడీ కొనసాగు తుందని స్పష్టం చేశారు.. మరోవైపు.. నాయి బ్రహ్మణులు, ఆక్వా రంగం విద్యుత్ రాయితీలను ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.. రాయితీల రూపంలో ఏపీ ప్రభుత్వం రూ. 10,135 కోట్ల వరకు భరిస్తుందని వెల్లడించారు.. అయితే, ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ అంశం మీద మాత్రమే చార్జీలు పెంచుతున్నామని క్లారిటీ ఇచ్చారు ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి.కాగా, టారిఫ్‌ను దాదాపు స్థిరంగా ఉంచాలన్న పవన విద్యుత్ డెవలపర్‌ల అభ్యర్థనను తోసిపుచ్చుతూ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 11–20 సంవత్సరాల కాలానికి తక్కువ స్లాబ్‌లో టారిఫ్‌ను నిర్ణయించినట్టు వార్తలు వచ్చాయి.. ప్రాజెక్ట్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు కమిషన్ తర్వాత మొదటి 10 సంవత్సరాలకు పవర్ పర్చేజింగ్ అగ్రిమెంట్ (ఖఖం) గడువు ముగిసిన తర్వాత, డెవలపర్‌లు తదుపరి 10 సంవత్సరాలకు యూనిట్‌కు రూ.3.43గా టారిఫ్‌ను నిర్ణయించాలని ఒఖఇఖీఅకి ప్రాతినిధ్యాన్ని సమర్పించారు. డెవలపర్లు మొదటి 10 సంవత్సరాలకు యూనిట్‌కు రూ.3.50 పొందారు. టారిఫ్‌లో లోతైన స్లాష్‌ను ఊహించి, డెవలపర్‌లు ప్రాజెక్ట్ ఖర్చులను కొనసాగించడానికి టారిఫ్‌ను కొద్దిగా తగ్గించి, యూనిట్‌కు రూ.3.43గా నిర్వహించాలని ఒఖఇఖీఅని అభ్యర్థించారు. ఇక, ఒఖఇఖీఅ 11–20 సంవత్సరాల పదవీకాలం నుండి యూనిట్‌కు రూ.2.64గా టారిఫ్‌ను నిర్ణయించింది. ఇఖీఅ ఆమోదించిన టారిఫ్ డెవలపర్లు కోరిన ధర కంటే దాదాపు 79 పైసలు తక్కువ మరియు ఇప్పటికే ఉన్న టారిఫ్ కంటే దాదాపు 0.86 పైసలు తక్కువ అన్నమాట.. ప్రారంభ దశలో గ్రీన్ పవర్ డెవలపర్‌లను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మొదటి పదేళ్లపాటు అధిక టారిఫ్‌లను అనుమతించినట్లు ఒఖఇఖీఅ స్పష్టం చేసింది. టెక్నాలజీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అంతిమంగా ప్రజలపై డిస్కమ్‌లపై భారం మోపలేమని కమిషన్ పేర్కొంది. తాజా సాంకేతికతలు పవర్ మిల్లుల నిర్వహణ వ్యయాలను భారీగా తగ్గించాయని, అందువల్ల అధిక టారిఫ్‌కు ఆమోదం తెలిపే ప్రసక్తే లేదని గతంలోనే కమిషన్ స్పష్టం చేసిన విషయం విదితమే.

## సింహపురిలో ఆస్తుల రచ్చ

**నెల్లూరు :**

రాజకీయాల్లోకి రాకముందు నీ ఆస్తులెంత, ఇప్పుడెంత!. నిన్ను కచ్చితంగా జైలుకు పంపించి తీరుతా!. అయితే నేను రెడీ, కానీ వైఎస్సార్ దగ్గర్నుంచి లెక్క తేలుద్దాం!. ఇదీ నెల్లూరు చౌరస్తాలో కాకరేపుతోన్న లేటెస్ట్ పొలిటికల్ ఫైట్. ఒకవైపు ఆనం రామనారాయణరెడ్డి, ఇంకోవైపు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి. ఇద్దరూ కూడా సవాళ్లు ప్రతి సవాళ్లతో ప్రకంపనలు పుట్టిస్తున్నారు. అయితే, టీవీ9 వీకెండ్ అవర్ డిబేట్ వేదికగా ఊహించని వ్యాఖ్యలు చేశారు ఆనం. పాత విషయాలను గుర్తుచేస్తూ వైసీపీ హైకమాండ్‌ను టార్గెట్‌చేసే ప్రయత్నం చేశారు. ఇంతకీ ఏంటా సెన్సేషనల్ కామెంట్స్. ఆనం ఏమన్నారు?తేల్చుకుందాం రా.. నీ పతాపమో నా పతాపమో!.. ఇది పరమ రొటీన్ డైలాగ్ అనుకున్నారో ఏమో!.. ఇప్పుడు ఆస్తులపై పడ్డారు. తేల్చుకుందాం రా!. రాజకీయాల్లోకి రాకముందు నీ ఆస్తులెంతో.. నా ఆస్తులెంతో అంటూ సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు సింహపురి చిన్నోళ్లు. ఒకవైపు ఆనం రామనారాయణరెడ్డి, మరోవైపు నేదురుపల్లి రామ్‌కుమార్‌రెడ్డి. వెంకటగిరి వేదికగా మాటలతో మంటలు పుట్టిస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఆనం వర్సెస్ నేదురుమల్లి ఫైట్‌లో మెయిన్‌గా ఆస్తులపై రచ్చ జరుగుతోంది. ఆనం అక్రమాల చిట్టా మొత్తం తీస్తాం, కచ్చితంగా కటకటాల వెనక్కి పంపి తీరుతామంటూ సవాల్ చేశారు.

## టీటీడీపీ... సైలెంట్ అడుగులు

**హైదరాబాద్ :**




తెలంగాణ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ ఎలాగైనా రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్, బీజేపీలు వేటికవి వాటి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాయి. రాష్ట్ర విభజన తరువాత తెలుగుదేశం తెలంగాణలో ప్రాభవం కోల్పోయింది. నాయకులు లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది తప్ప కార్యకర్తలంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారని పరిశీలకులు చెబుతూ వస్తున్నారు. ఇది వాస్తవమేనని గతేడాది డిసెంబర్ మొదటి వారంలో ఖమ్మం వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిర్వహించిన శంఖారావ సభ.. సూపర్ డూపర్ సక్సెస్ నిరూపించింది. దీంతో తెలంగాణ ప్రజల గుండెల్లో తెలుగు దేశం పార్టీ చిరస్థాయిగా భద్రంగా ఉందని స్పష్టం కావడం అప్పటి వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఎక్కడ ఉందంటూ ప్రశ్నించిన వారి నోళ్లు మూయించినట్లు అయింది. తెరాస పేరు మార్చి బీఆర్ఎస్ అంటూ జాతీయ పార్టీగా మారిన తరువాత.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నాలకు విఘ్నాలు ఎదురౌతున్నాయని పరిశీలకులు అంటున్నారు. ముఖ్యంగా గత ఎనిమిదేళ్లుగా అధికారంలో ఉండటంతో సహజంగానే అధికార పార్టీగా యాంటీ ఇన్ కంబెన్సీని ఎదుర్కొంటున్నది. రెండు ఉప ఎన్నికలలో విజయం సాధించి బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా దూకుడుగా సాగుతోంది. ఇక టీపీసీసీ చీఫ్ గా రేవంత్ బాధ్యతలు చేపట్టిన తరువాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం పెరిగిందని పరిశీలకులు అంటున్నారు. అధికారమే లక్ష్యంగా ఈ మూడు పార్టీలూ దూకుడుగా సాగుతుంటే.. చాపకింద నీరులా తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంటున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రం విడిపోయిన తరువాత తెలుగుదేశం పార్టీ తెలంగాణలో నామ మాత్రంగా మారిపోయింది. 2014 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున తెలంగాణలో గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ తర్వాత టీఆర్ఎస్( ఇప్పుడు బీఆర్ఎస్) పంచన చేరిపోయారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో తెలుగుదేశం కు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అలాంటి వేళ.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ అధినేత చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. తెరాస బీఆర్ఎస్ గా మారిన తరువాత ఆ పార్టీ బలహీనపడుతోందన్న అంచనాలు న్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం తెలంగాణలో తన సత్తా చాటేందుకు పావులు కదపుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. 1982, మార్చి 29న హైదరాబాద్‌లో తెలుగుదేశం పార్టీని విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు స్థాపించిన సంగతి అందరికీ తెలిసిందే. పార్టీని స్థాపించిన జస్ట్ 9 నెలలకే ఆయన అధికారం చేపట్టి తెలుగువాడిలోని వాడి వేడిని రుచి చూపించిన విషయం విదితమే. అలా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా.. తనదైన శైలిలో పాలన సాగించడమే కాకుండా.. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను సైతం తీసుకు వచ్చారు. ఆ తర్వాత పార్టీ పగ్గాలు.. చంద్రబాబు చేతిలోకి వెళ్లడం.. ఆ క్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు దీటుగా సైబరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడం జరిగింది.మరోవైపు ఈ ఏడాది జరగనున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభ.. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరగనుందంటూ .. ఓ చర్చ అయితే గట్టిగానే ఊపందుకొంది. కానీ చివరకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సభకు తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రానున్నాయని సమాచారం. ఇక టీఆర్ఎస్ పార్టీ కాస్తా ఇటీవల బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందింది. అలాగే కేంద్రంలోని బీజేపీ పాలనపై కూడా రాష్ట్రంలో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. సరిగ్గా ఈ సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ తీసుకు వచ్చిన పలు సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి, శాంతి భద్రతలు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో చోటు చేసుకోన్న అభివృద్ధి పరిణామాలను ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రజల్లోకి టీడీపీ శ్రేణులు చాలా బలంగా తీసుకు వెళ్తున్నాయి. అలాగే పార్టీ ఆవిర్భావ సభ ద్వారా.. ప్రజలను మరింత చైతన్యం చేయగలిగితే.. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తన ఉనికిని ఘనంగా చాటడం తథ్యమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఏది ఏమైనా తెలంగాణలో తెలుగుదేశం సైలెంట్ వేవ్ ఉందన్న అభిప్రాయమే పొలిటికల్ సర్కిల్స్ లో సర్క్యులేట్ అవుతోంది.

## జి-20 సదస్సుకు 2500 మంది బందోబస్తు

**విశాఖపట్నం**

విశాఖలో జి?20 సదస్సుకు 2500 మంది పోలీసు అధి కారులు, సిబ్బం దితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ వెల్లడించా రు.మార్చి 27, 28 తేదీ లలో అతిథులకు డిన్నర్,సాం స్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 29వ తేదీ ఉదయం యోగా కార్యక్రమం ఉంటుందన్నారు. అతి థులు పర్యటించే ప్రాంతాలలో గట్టి నిఘా పెట్టామన్నా రు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిం చాలన్నారు.

## తీహార్ జైలులోనే ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ

**నల్గొండ**

మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ కవిత వచ్చే బతుకమ్మ తీహార్ జైల్లోనే చేస్తుంది. కవితతో పాటు కేసీఆర్ కుటుంబ సభ్యులంతా జైలు పాలు కావాల్సిందేనని అన్నారు. తొమ్మిదేళ్లుగా ప్రతి పక్షాలను అణచి వేసి,కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ను దోచుకుంది. కేంద్ర నిఘా వ్యవస్థ కల్వకుంట్ల కుటుంబ అవినీతి మొత్తం బయట పెడుతుంది. కల్వకుంట్ల చెరలో ఉన్న తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిస్తామని అయన అన్నారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

**విశాఖపట్నం**

దళిత క్రిస్టియన్లులను ఎస్సిల్లో చేర్చా లని శాసన సభ తీర్మానం చేయదాన్ని స్వాగతిస్తూ సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి విశాఖలో వైఎస్సార్సీపీ నేతలు పాలాభిషేకం చేశారు.క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ,ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విశాఖ నగర వైఎస్సార్సీపీ కార్యాలయంలో కేకే కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు.ఈ తీర్మానం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ తెలిపారు.ఈ తీర్మానం వలన సుమారు 40 లక్షల మంది దళితులకు ప్రయోజనం జగు తుందన్నారు.సీఎం జగన్ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తు న్నారని గాజువాక ఎమ్మెలే తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు.

## స్కిల్ కుంభకోణంలో చంద్రబాబు హస్తం

**అనకాపల్లి**

నైపుణ్య శిక్షణ నిధులు తినేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని విజన్ 20 20 అంటే కమిషన్ కోసం రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెట్టడం అని వైయస్సార్సీపి ప్రభుత్వ చీఫ్ విప్ కరణం ధర్మశ్రీ అని ఆరోపించారు 3300 కోట్లు స్కిల్ కుంభకోణంలో బాబు హస్తం ఉందని సీమెన్స్ కంపెనీ ఉపాధి మరియు శిక్షణ పేరుతో ఒప్పందం కుదుర్చుకొని సెల్ కంపెనీలు ద్వారా 371 కోట్లు దోచుకున్న చంద్రబాబు అని అన్నారు ప్రభుత్వ ఖజానా నుంచి 371 కోట్లు మళ్లింపు చేశారని నైపుణ్యాల శిక్షణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించుకుంటా నిధులన్నీ స్వాహా చేశారని యువత బతుకులను బుగ్గి పాలు చేశారని దీన్ని నిమిత్తం ఈడీ కేసు విచారణలో నలుగురిని దోషులుగా నిర్ధారించారని అలాగే బాబు పాపానికి ఐటీ కేసుల్లో పలువురు ప్రభుత్వ అధికారులు ఉన్నారని తెలియజేశారు.

## 104 సర్వీస్ ప్రారంభం

**నరసాపురం**

నరసాపురం నియోజకవర్గంలో రాష్ట్ర చే మంజూరైన 104 సర్విస్ లను రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు. సబ్ కలెక్టర్ సూర్య తేజ నరసాపురం ప్రభుత్వ హాస్పటల్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ గతంలో నరసాపురం నియోజకవర్గంలో 104 సర్విస్ లు మాత్రమే వుండేవని.అన్ని పంచాయతీలకీ కూడా ఆ సర్విస్ లనే వుపయోగించడం జరిగేదని.అలాగే గతంలో 108 సర్విస్ లు మండలానికి ఒకటి మాత్రమే వుండేదని.గత సంవత్సరం మరో రెండు 108 సర్విస్ లను ప్రారంభించామని. రెండు తల్లి బిడ్డ మె?త్తం నాలుగు నరసాపురం నియోజకవర్గానికి కేటాయించిడం జరిగిందని.నరసాపురం మండలం.మె?గల్తూరు మండలం నాలుగు పి.హెచ్.సి లు వుంటే ఒక్కొక్క పి.హెచ్.సి కి ఒక్కొక్క 104 సర్విస్ లు ప్రారంభించుకోవడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ బర్రి శ్రీ వెంకటరమణ.వై.సి.పి. నాయకులు కామన బుజ్జి. మున్సిపల్ వైస్ ఛైర్మన్ కామన నాగిని మరియు డాక్టర్స్. తదితరులు పాల్గొన్నారు.

## సిఐటి ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా

**గాజువాక**

గాజువాక వడ్లపూడి రైల్వే వేగన్ వద్ద పెద్ద ఎత్తున కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని నైపుణ్యానికి తగ్గ జీతం ఇవ్వడం లేదని గాయపడ్డ కార్మికుని కాంట్రాక్టర్ పట్టించుకోపోగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో తోటి కార్మికుని న్యాయం కోసం ప్రశ్నించినందుకు కాంట్రాక్ట్ యాజమాన్యం విధులనుండి తమను తొలగించారని ఆరోపించిన కార్మికులు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సిఐటియు నాయకులు హెచ్చరించారు.

# ఉదయగిరి రంగంలోకి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు :**

ఉదయగిరి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారు? మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన నేపథ్యంలో కొత్త నేత ఎవరు వస్తారన్న ఆసక్తి సహజంగానే ఉంటుంది. అయితే ఇప్పటికే మేకపాటి స్థానంలో సరైన అభ్యర్థిని బరిలోకి దించడానికి జగన్ సిద్ధమయ్యారని పార్టీ వర్గాల నుంచి తెలుస్తోంది. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిపై అసంతృప్తిగా ఎక్కువగా ఉందన్న సర్వే నివేదికలు వెల్లడయిన నేపథ్యంలో ఇదివరకే పరిశీలకుడిని నియమించారు. ఉదయగిరి నియోజకవర్గంలో మెట్టుకూరు ధనంజయరెడ్డి నియమితులయ్యారు. తొలుత జగన్ ఉదయగిరి నియోజక వర్గానికి కొడవలూరు ధనుంజయరెడ్డిని నియమించారు. ఆ తర్వాత మెట్టుకూరును నియమిస్తూ కొంతకాలం క్రితం నిర్ణయం తీసుకున్నారు. మెట్టూకూరు ధనంజయ రెడ్డి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ గా పనిచేశారు. తన నియోజకవర్గంలో ధనుంజయరెడ్డి పెత్తనమేందంటూ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పలు మార్లు మీడియా ముందు బహిరంగంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. అసలు మేకపాటికి అసంతృప్తి, అసహనం అప్పటి నుంచే ప్రారంభమ యిందంటున్నారు. ఈ విషయం తెలిసి వైసీపీ హైకమాండ్ పెద్దగా పట్టించుకోలేదు. ఆయనకు టిక్కెట్ రాదని అర్థమయిన తర్వాత జగన్ ను కలిసినా ఆయన నోటి నుంచి ఎమ్మెల్సీ పదవి ఇస్తానన్న హామీ వచ్చిందే కాని, వచ్చే ఎన్నికలలో ఉదయగిరి టిక్కెట్ ఇస్తానని మాత్రం జగన్ హామీ ఇవ్వలేదు. దీంతోనే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారంటున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మెట్టుకూరు ధనుంజయరెడ్డిని కొనసాగిస్తారా? అన్నది కూడా సందేహమే. మేకపాటిని ఎదుర్కొనేందుకు సరైన అభ్యర్థి అవసరం. అయితే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డి పేరు వినిపిస్తుంది. వేమిరెడ్డి ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన తన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీంతో నెల్లూరు జిల్లాలో ఆ కుటుంబం పేరు అందరికీ సుపరిచితమే. సౌమ్యుడు, అందరినీ కలుపుకుని పోయే నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పేరుంది. ప్రశాంతి రెడ్డి అయితేనే సరైన అభ్యర్థి అని జగన్ నిర్ణయించారని తెలిసింది. త్వరలోనే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని జగన్ నియమించినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. ప్రశాంతిరెడ్డి అయితే మేకపాటి వర్గంలో ఉన్న వారు కూడా మొగ్గు చూపే అవకాశముంది. టీడీపీ ఎవరిని నియమించినా గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందులో ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీకి అంత పట్టులేదు. 1955లో ఈ నియోజకవర్గం ఏర్పడితే ఉపఎన్నికలతో సహా 15 సార్లు సాధారణ ఎన్నికలు జరిగితే టీడీపీ గెలిచింది రెండుసార్లే. 1999లో విజయరామిరెడ్డి, 2014లో బొల్లినేని వెంకట రామారావులు మాత్రమే గెలిచారు. ఈసారి రెడ్డి సామాజికవర్గానికే చంద్రబాబు టిక్కెట్ ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. అదే సమయంలో ఆర్థికంగా, సామాజికంగా బలంగా ఉన్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వైపు జగన్ మొగ్గు చూపుతారంటున్నారు. మరి ఏం జరుగుతుందన్నది కొద్ది రోజుల్లోనే తేలనుంది.

# వరంగల్ మార్చురీలో నయా దందా

**వరంగల్ :**

వరంగల్ ఎంజీఎం మార్చురీ సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఒకరి మృతదేహం బదులు వేరే మృతదేహాన్ని ఇచ్చారు పోస్ట్ మార్టం సిబ్బంది. కొద్ది దూరం వెళ్లాక గుర్తించిన బంధువులు మళ్లీ ఎంజీఎంకి వచ్చి తన బంధువు మృతదేహం తీసుకెళ్లారు. వరంగల్ నగరంలోని కాకతీయ వైద్య కళాశాలకు సంబంధించిన మార్చురీలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లకి చెందిన రాగుల రమేష్ భార్యతో గొడవపడి నిన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పరమేశ్వర్ గాయంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందాడు. ఇవాళ వారిని పోస్టుమార్టం చేసిన సిబ్బంది పరమేశ్వర్ మృతదేహానికి బదులు రమేష్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కొద్ది దూరం వెళ్లాక మృతదేహాన్ని చూడడంతో తమకు సంబంధించిన మృతదేహం కాదని తిరిగి ఎంజీఎం మార్చుడానికి వచ్చి పరమేశ్వర్ మృతదేహాన్ని తీసుకెళ్లారు. దీంతో కొద్దిసేపు రమేష్ బంధువులు ఎంజీఎం వద్ద ఆందోళన చేశారు. ఇక పోస్టుమార్టం సిబ్బంది తమకు సంబంధం లేదన్నారు. మద్యం మత్తులో బంధువులే ఒకరి మృతదేహానికి బదులు ఇంకో మృతదేహాన్ని తీసుకెళ్లారని మళ్లీ తమది కాదని తీసుకొచ్చారని మార్చురీ సిబ్బంది సమాధానం చెబుతున్నారు. వరంగల్ లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలోని మార్చురీలో ఇటీవల ఓ దందా వెలుగుచూసింది. పేషెంట్స్, వారి బంధువుల కన్నీరు ఆస్పత్రిలోని కొందరు సిబ్బందికి ఆదాయ వనరవుతోంది. కాసులు చేతికిరానిదే పోస్ట్ మార్టం చేయలేని పరిస్థితులు ఉన్నాయని గతంలో పలుమార్లు విమర్శలు వచ్చాయి. మృతదేహాలను బయటకు తీసుకురావడానికీ సమర్పించాల్సి వస్తోంది. రాష్ట్ర అసెంబ్లీలో దీనిపై నాలుగేళ్ల కిందట చర్చ జరిగింది. ఓ డెడ్ బాడీకి పోస్టుమార్టం నిర్వహించడానికి రూ.5 వేలు డిమాండ్ చేసిన వీడియో ఇటీవల వైరల్ కావడంతో అప్పట్లో రాష్ట్ర స్థాయి అధికారులతోపాటు ప్రజా ప్రతినిధులు స్పందించారు. అంతా తెలిసినా అధికారులు మిన్నకుండిపోవడం విమర్శలకు తావిస్తోంది. వైద్య సేవలందించాల్సిన వారే దళారులుగా మారడంతో పేషెంట్ల కుటుంబాలు ఎవరికి చెప్పాలో తెలియని అయోమయంలో ఉన్నారువరంగల్ ఎంజీఎం మార్చురీలో ప్రతిరోజూ ఐదు నుంచి పది వరకు శవాలకు పోస్టుమార్టం నిర్వహిస్తుంటారు. అయితే పోస్టుమార్టానికి వెళ్తున్న శవాలపై డబ్బులు డిమాండ్ చేస్తూ మరోసారి దందాకు తెరలేపారు సిబ్బంది. ఈ ఏడాది జనవరిలో పస్తం శ్రీను అనే వ్యక్తి వరంగల్ – కాజీపేట మధ్య వందేబారత్ ట్రైన్ ఢీ కొని మృతి చెందాడు. పోస్ట్ మార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించారు జీఆర్పీ పోలీసులు. అసలు సమస్య అక్కడే మొదలైంది. ఐదు రోజుల పాటు డెడ్ బాడీ ఎంజీఎం మార్చురీలోనే ఉంది. అయితే రూ.15000 డిమాండ్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం మార్చురీలో సిబ్బందితో పాటు పంచానామా రాసే కానిస్టేబుల్ సైతం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇక్కడ పోస్ట్ మార్టం నిర్వహించే డాక్టర్ కు రూ.3500, ఫోటోగ్రాఫర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ వర్క్ కోసం రూ. 3500, పోలీస్ కానిస్టేబుల్‌కు రూ. 3500, అంబులెన్స్ పేరుతో రూ.3500 వరకు డిమాండ్ చేస్తున్నారు.

# 12 ఎస్టీ స్థానాలపై కమలం గురి

**హైదరాబాద్ :**



తెలంగాణలో గిరిజన అసెంబ్లీ స్థానాలపై బీజేపీ దృష్టిసారిస్తోంది. ఎస్టీ నియోజకవర్గాల్లో బలోపేతంపై కమలదళం కసరత్తులు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకుని ఓటర్లకు దగ్గరయ్యే పనిలో కమలనాథులు ప్రణాళికలు రచిస్తున్నారు. రిజర్వేషన్ల అంశంతో పాటు పోడు సమస్యపై తెలంగాణ సర్కార్ ఎలాంటి పరిష్కారం చూపలేకపోయింది. ఈ అంశాలతో పాటు స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయాలని బీజేపీ నేతలు భావిస్తున్నారు12 స్థానాల్లో గెలుపు పంజా వేయాలని ప్లాన్ చేస్తోంది.. అందుకే బీఆర్ఎస్ సర్కార్ కు చెక్ పెట్టాలని కమలనాథులు డిసైడయ్యారు. గిరిజనుల్లో చైతన్యం కల్పించి వారిని తమ వైపునకు తిప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికోసం ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాలకు చెందిన నేతలతో ములుగులో సమావేశాన్ని నిర్వహించనున్నారు. కాగా ఈ మీటింగ్ ఈ నెలాఖరులో నిర్వహిస్తారని చెపపినప్పటికీ ఇతర కార్యకలాపాల వల్ల వాయిదా వేయనున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో గిరిజన రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాలు 12 ఉన్నాయి. త్వరలో అన్ని సెగ్మెంట్లకు చెందిన నేతలతో రాష్ట్ర నాయకత్వం భేటీ కానుంది. మిషన్ 12 అనే పేరుతో త్వరలో ఈ సమావేశాన్ని నిర్వహించనుంది. ములుగులో ఈ మీటింగ్ ను నిర్వహించాలని బీజేపీ భావిస్తోంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ తరుణ్ చుగ్ హాజరుకానున్నారు. గిరిజన నేతలతో భేటీ అయి వారికి పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు. ములుగు జిల్లా గిరిజన ప్రాంతం. చాలా తెగలకు చెందిన ప్రజలు అక్కడ జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే ఈ సమావేశాన్ని అక్కడ నిర్వహిస్తే ప్రభావితం చేయొచ్చని కమలనాథులు భావిస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలైన 31 సెగ్మెంట్లపై దృష్టిసారించిన బీజేపీ ఎస్సీ, ఎస్టీ కేటగిరీలుగా విభజించాయి. ఎస్టీ నియోజకవర్గాలకు ఇన్ చార్జీగా మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావుకు బాధ్యతను అప్పగించింది. ఎస్సీ నియోజకవర్గాల ఇన్ చార్జీగా మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డికి రాష్ట్ర నాయకత్వం బాధ్యతలు అప్పగించింది. ములుగులో తరుణ్ చుగ్ ముఖ్య అతిథిగా త్వరలో నిర్వహించబోయే సమావేశాన్ని సక్సెస్ చేయడంపై గరికపాటి దృష్టిసారిస్తున్నారు. ఇదిలాఉండగా ములుగునే ప్రత్యేకంగా ఎంచుకోవడంపైనా పలు కారణాలు ఉన్నాయని శ్రేణులు చెబుతున్నాయి. ములుగులో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ కు అనుకున్న దానికంటే భారీగా ప్రజల నుంచి ఆదరణ దక్కినట్లుగా చెబుతున్నారు. అక్కడున్న ముఖ్య నేతలు పని విభజన చేసుకుని సక్సెస్ చేశారని, అదే ఐకమత్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా చాటాలని చాటి చెప్పేందుకే ఈ సమావేశాన్ని ములుగులో నిర్వహించేందుకు ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం. అందుకే ఈ ప్రాంతాన్ని ఒక మోడల్ గా తీసుకుని ఇక్కడి నుంచే ప్రభుత్వంపై సమరశంఖం పూరించాలని కాషాయదళం ప్లాన్ చేస్తోంది. ములుగులో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ సక్సెస్ పైనా వచ్చే నేతలకు వివరించనున్నారు. మరి బీజేపీ వ్యూహం వర్కవుట్ అవుతుందా? లేదా అనేది చూడాల్సిందే.

## బాధితులకు ఎమ్మెల్యే అర్థిక సహాయం

**విశాఖపట్నం**

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 29వార్డ్ మహారాణిపేట ఏరియా, రామ జోగిపేట లో రెండస్థుల భవనం కూలి పోయిన ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సందర్శిం చారు.గాయాల పాలై కింగ్ జార్జ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముగ్గురిలో ఇద్దరికీ వారికి ఆర్థిక సా యన్ని అందించారు.మొత్తం ఐదుగు రికి తన సొంత నిధుల నుండి 37,500 ఆర్థిక సహాయం అందించారు.

## వైఎస్సార్ వ్యూ పాయింట్ నామకరణం

**విశాఖపట్నం**

విశాఖ సీతకొండ వద్ద ఉన్న వ్యూ పాయింట్కి వైయస్సార్ వ్యూ పాయింట్గా నామకరణం చేశారు. 2.39 కోట్లతో జి20 నేపథ్యంలో అభివృద్ధి.. చేసిన వ్యూ పాయింట్ను మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆదిమూలపు సురేష్, విడుదల రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడారు. ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేయడం చంద్రబాబుకు కొత్త కాదని, ఆయనలో ఎలాంటి మార్పు లేదన్నా రు. చంద్రబాబు వాపుని చూసి బలుపు అనుకుంటున్నాడని విమర్శించారు. లేని ప్రజాదరణ, ఉన్నట్లు భావిస్తున్నా రని చెప్పారు. చంద్రబాబు తల కిందకు పెట్టి కాళ్ళు పైకి పెట్టి తపస్సు చేసిన. 2024లో మళ్లీ వైసీపీ గెలుస్తుందన్నా రు. చంద్రబాబు కుట్ర స్వతంత్రాలకు పరాకాష్టన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తులు గురించి మాట్లాడడం అనవసరమన్నారు.

## కాంగ్రెస్ నిరసన దీక్షలో గందరగోళం

**నల్గొండ**

శనివారం నల్గండలో జరిగిన కాంగ్రెస్ నిరసన దీక్షలో గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ పై అనర్హత వేటును నిరసిస్తూ...ఆందోళన కార్యక్రమాలు చేయాలని హై కమాండ్ పిలుపునిచ్చిన విషయంతెలిసిందే. ఆదే నిరసన కార్యక్రమంలో నేతల పోరు బహిర్గతం అయింది. క్లాక్ టవర్ సెంటర్లో ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వైరి వర్గం నిరసన దీక్ష చేపట్టింది. దాంట్లో చెరుకు సుధాకర్ ప్రసంగిస్తున్న క్రమంలో కోమటిరెడ్డి కి మద్దతుగా నినాదాలు కొంతమంది చేసారు. కోమటిరెడ్డి నాయకత్వం వర్దిల్లాలంటూ హోరెత్తిన కార్యకర్తలు నినాదాలు చేసారు. మరికొంతమంది చెరుకు సుధాకర్ కు మద్దతుగా నినాదాలు చేసారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అర్ధాంతరంగా నిరసన దీక్ష ముగిసింది.

## మూలవిరాట్ ను తాకిని సూర్యాకిరణాలు

**ఏలూరు**

పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామం లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి వారి ఆలయం లో వరసుగా 2 రోజులు నుంచి విగ్రహాలను ( మూల విరాట్ ని ) సూర్య కిరణాలు తాకుతున్నాయి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మూల విరాట్ విగ్రహాన్ని సూర్య కిరణాలు తాకాయి. ఈరోజు షష్ఠి తిథి – స్వామి వారి ని సూర్య కిరణాలు తాకడం విశేషం ఈ దర్శనం తో కాల సర్ప, కుజ దోషాలు నివారణ అవుతాయని తి. తి.దే. పండితుడు ఫణీంద్ర శర్మ అంటున్నారు. ఇదే ఆలయ ప్రాంగణం లో నిన్న ఆదివారం సూర్యాస్తమయం సమయం లో శ్రీ భద్ర కాళీ వీర భద్ర స్వామి వారి ని కూడా సూర్య కిరణాలు తాకాయి

## భర్త దాడిలో భార్యకు తీవ్ర గాయాలు

**నందిగామ**

నందిగామ బీసీ కాలనీలో భార్యపై బీరు సీసాతో భర్త దాడి చేసిన ఘటనలో భార్య శ్రీలక్ష్మి కి తీవ్ర గాయాలు అయ్యాయి. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఆరు నెలల నుంచి ఇద్దరూ విడిగా ఉంటున్నారు. ఘటనలో గాయపడిన శ్రీలక్ష్మిని చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక సిఐ సతీష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని శ్రీలక్ష్మిని ఆసుపత్రి తరలించి ,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దంపతుల ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్**



సైబరాబాద్ పోలీసు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శివ నగర్ లో విషాదం నెలకొంది. పెళ్ళైన రెండేళ్లకే దంపతులిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ కి చెందిన ట్రాన్స్ జెండర్ అనిల్ (అనూష 25), గణేష్(25) లు ఇద్దరు జగద్గిరిగుట్ట, శివ నగర్ లో నివాసముంటు లేబర్ పని చేసుకుంటున్నారు. సెమవారం జు ఉదయం ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. అయతే దంపతులిద్దరూ చిన్న చిన్న విషయాలపై గొడవపడేవారని స్థానికుల సమాచారం. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ఎదురు తిరుగుతున్న సస్పెన్షన్ వ్యవహారం

**విజయవాడ :**

క్రాస్ ఓటింగ్ చేశారని నలుగురు ఎమ్మెల్యేల్ని వైఎస్ఆర్‌సీపీ హైకమాండ్ సస్పెండ్ చేసింది. వారిపై అనర్హతా వేటు వేస్తారన్న చర్చ కూడా ప్రారంభ మయింది. అసలు అనర్హత వేటు వేయకుండా కేవలం సస్పెండ్ చేసి ప్రయోజనమేముందన్న వాదనా వినవస్తోంది. అనర్హత వేటు వేయకుండా కేవలం సస్పెండ్ చేయడం వల్ల ఎమ్మెల్యేలకు వచ్చే ఇబ్బందేమీ ఉండదన్న వాదన గట్టిగా వినిపిస్తోంది .కేవలం సస్పెన్షన్ తోనే వదిలేస్తే.. పార్టీని ధిక్కరించి సస్పెన్షన్ వేటు వేయించుకునేందుకు పెద్ద సంఖ్యలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు రెడీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనీ, పార్టీని ధిక్కరించడానికి ఇసుమంతైనా వెనుకాడకుండా ముందుకు వచ్చేవారి సంఖ్య పెద్దగానే ఉంటుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సస్పెండైన నలుగురిపైనా అనర్హత వేటు వేయడానికి అవసరమైన ప్రక్రియపై హై కమాండ్ దృష్టి పెట్టిందని పార్టీ శ్రేణులే అంటున్నాయి. అయితే ఇక్కడే రాజ్యాంగ నిపుణులు పార్టీ నుంచి సస్పెండ్ అయితే చేయగలరు కానీ, క్రాస్ వోటింగ్ పేరు చెప్పి వారిపై అనర్హత వేటు వేసే అవకాశాలైతే లేవని అంటున్నారు. క్రాస్ వోటింగ్ పేరు చెప్పి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం కూడా.. పార్టీలో అసంతృప్తి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య ఎక్కువ ఉందన్న వార్తలు వినవస్తున్న నేపథ్యంలో వారిని కట్టడి చేయడానికి మాత్రమేనని అంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఒకేసారి ఒకే సారి ఒకే పార్టీకి చెందిన, అందులోనూ అధికార పార్టీకి చెందిన నలుగురు శాసనసభ్యులు పార్టీ నుండి సస్పెండ్ కావడం ఇదే తొలిసారి. ఇక ఇప్పుడు వైసీపీ సస్పెండ్ చేసిన నలుగురు ఎమ్మెల్యేలలో ఇద్దరు చాలా కాలం కిందటి నుంచే పార్టీ విధానాలను బహిరంగంగా వినిపిస్తూ వస్తున్నవారే. మరో ఇద్దరిని క్రాస్ ఓటింగ్ ఆరోపణలతో సస్పెండ్ చేస్తూ గతం నుంచీ పార్టీ లైన్ కు భిన్నంగా బహిరంగంగా మాట్లాడుతున్నవారిపై కూడా వైసీపీ వేటు వేసింది. ఇక సస్పెన్షన్ తరువాత ఏమిటి? అనర్హత వేటు పడుతుందా? అంటే.. ఆ అవకాశాలు లేవనే చెబుతున్నారు రాజకీయ పరిశీలకులు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేపై కానీ ఎంపీపై కానీ అనర్హత వేటు వేయాలంటే వారు వేరే పార్టీలో చేరడమే, లేదా పార్టీ విప్ ను ధిక్కరించడమో చేయాలి. ఇక్కడ ఇప్పుడు వైసీపీ నుంచి సస్పెన్షన్ కు గురైన వారెవరూ వేరే పార్టీలో చేరలేదు.ఇక రహస్య ఓటింగ్ లో విప్ ను ధిక్కరించారని తేల్చడానికి ఆధారాలు ఉండవు. అసెంబ్లీలో, లోక్ సభలో, రాజ్యసభలో బిల్లుల పైచర్చ సందర్భంగా జరిగే బహిరంగ ఓటింగ్ సందర్భంగా విప్ ధిక్కరించిన వారిని గుర్తించి అనర్హత వేటు వేయడానికి వీలు ఉంటుంది. అందుకే ఇప్పుడు పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నలుగురూ డిస్ క్వాలిఫై అయ్యే అవకాశాలు లేవనే అంటున్నారు. సో వైసీపీ నలుగురిని సస్పెండ్ చేసి ఇంకా అసంతృప్తితో ఉన్నారని ప్రచారం జరుగుతున్న పలువురిని పరోక్ష హెచ్చరిక జారీ చేసిందని భావించాల్సి ఉంటుంది. పార్టీ శ్రేణుల సమాచారం మేరకు పాతిక మందికి పైగా అసంతృప్త ఎమ్మెల్యేల పేర్లతో ఐ ప్యాక్ ఒక జాబితాను జగన్ కు అందించిందని చెబుతున్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో మరో అభ్యర్థిని నిలబెట్టినా గెలిచి ఉండేవారమంటూ తెలుగుదేశం పేర్కొనడానికి కారణం కూడా అదేనని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే క్రాస్ ఓటింగ్ పేర నలుగురిని సస్పెండ్ చేసిన, డిస్ క్వాలిఫై చేస్తున్నామంటూ ప్రచారం చేయడం ద్వారా అసంతృప్తులకు గట్టి హెచ్చరిక పంపామని వైసీపీ భావిస్తోందని పరిశీలకులు అంటున్నారు. ఇలాంటి అనర్హతా వేటు ప్రచారంద ద్వారా కంట్రోల్ చేయాలనుకుంటున్నారనీ, అది సాధ్యమయ్యే పని కాదనీ అంటున్నారు.

# ఫోన్లు... పెన్ డ్రైవ్ లు బంద్

**హైదరాబాద్ :**

టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఓవైపు విచారణలో తవ్వే కొద్దే అక్రమాలు బయటికి వస్తున్నాయి. తాజాగా వచ్చిన రిమాండ్ రిపోర్టులో కూడా పలు కీలక అంశాలను ప్రస్తావించింది. 12 మందిని అరెస్ట్ చేయటంతో పాటు 19 మందిని సాక్షులుగా పేర్కొంది. ఇదిలా ఉంటే... కమిషన్ లో తీసుకురావాల్సిన మార్పులపై కూడా టీఎస్పీఎస్సీ ఫోకస్ చేస్తోంది. భవిష్యత్తులో పేపర్ లీక్ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టం తీసుకురావాలని యోచిస్తోంది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. ముఖ్యంగా కమిషన్ లోకి సెల్ ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లకు అనుమతి ఇవ్వకూడదని భావిస్తున్నది. లోపలికి తీసుకురాకుండా... బయటనే ఉంచేలా ఏర్పాట్లు చేయాలని చూస్తోంది. పేపర్ లీకేజీ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఆన్ లైన్ విధానంలో పరీక్షలు, పరీక్షల రీషెడ్యూల్ పై చర్చించారు.కమిషన్ నిర్వహించే పరీక్షలన్నింటిని ఇకపై ఆన్‌లైన్ లోనే నిర్వహించాలని చూస్తోంది. భవిష్యత్తులోనూ ఇదే పద్ధతి అనుసరించేలా కార్యచరణను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇక ఉద్యోగాల భర్తీకి కూడా ప్రత్యేక విధానం రూపొందించాలని అధికారులు చర్చించారు. కమిషన్ పరిధిలో ప్రత్యేక నియమావళిని తీసుకురావటంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా ఉద్యోగుల పని విధానం, ఉద్యోగుల పరివర్తన, పరీక్ష నిర్వహణకు ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని చూస్తోంది. పరీక్షలు, దరఖాస్తులకు సంబంధించి అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటే... కార్యాలయానికి రాకుండా ఆన్ లైన్ లోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేయటంపై కసరత్తు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆన్ లైన్ వ్యవస్థను పటిష్టం చేయాలని యోచిస్తోంది.మరోవైపు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలను ప్రస్తావించింది సిట్. పేపర్ లీకేజీకి సంబంధించి ఇప్పటికి వరకు 12 మంది నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపింది. తొమ్మిది మంది నిందితులతో పాటు మరో ముగ్గురు అరెస్ట్ చేయగా... ఇందులో ఇద్దరు టీఎస్పీఎస్సీ ఉద్యోగులు ఉన్నట్లు ప్రస్తావించింది. ఇప్పటివరకు మొత్తం నలుగురు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగుల అరెస్ట్ కాగా... నిందితుల్లో మరో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు వెల్లడించింది. 19 మంది సాక్ష్యుల ను విచారించినట్టు రిమాండ్ రిపోర్ట్ లో స్పష్టం చేసింది.టీఎస్పీఎస్సీ ఉద్యోగి శంకర్ లక్ష్మి ని ప్రధాన సాక్షి గా పేర్కొంది సిట్. శంకర్ లక్ష్మి తో పాటు టీఎస్పీఎస్సీ , తెలంగాణ స్టేట్ టెక్నీకల్ సర్వీస్ ఉద్యోగులను సాక్షులు గా నమోదు చేసింది. కర్మన్ ఘాట్ లోని ఒక హోటల్ లోని యాజమని, ఉద్యోగిని కూడా సాక్షి గా ప్రస్తావించింది. హోటల్ లోని సీసీటీవి కెమెరాలో నిక్షిప్తమైన పేపర్ ఎక్స్ఛేంజ్ వ్యవహారాన్ని నిక్షిప్తం చేసింది. ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు షమీమ్, రమేష్, సురేష్ లను ఆరెస్ట్ చేసినట్లు ప్రకటించగా... ముగ్గురు నిందితుల నుండి ఒక ల్యాప్ టాప్ మూడు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. మరోవైపు తాజాగా గురువారం అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులను ఏడు రోజుల కస్టడీకి కోరింది సిట్. మరోవైపు ప్రస్తుతం అరెస్ట్ చేసిన వారిలో చూస్తే? ౦1గా ప్రవీణ్ , ౦2 గా నెట్వర్క్ అడ్మిన్ రాజశేఖర్ రెడ్డి, ౦10గా ఏఎస్వో షమీమ్, ౦12గా డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజశేఖర్ ఉన్నారు. ఇక ఏ3గా రేణుకా రాథోడ్, ఏ4గా ఢాక్యా నాయక్, ఏ5గా కోటేశ్వర్, ఏ6గా నిలేష్ నాయక్ పేర్లను ప్రస్తావించింది సిట్.ఇదిలా ఉంటే? ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి న్యూజిలాండ్‌లో ఉంటున్న తన బావ ప్రశాంత్‌కు గ్రూప్-1 ప్రశ్నపత్రం పంపించినట్లు గుర్తించింది సిట్. అతడికి కూడా నోటీసులు పంపింది.

# 25 ఎస్ డబ్ల్యూజీ ప్లాంట్ల తో 772 మిలియన్ గ్యాలన్లు మురుగునీటి శుద్ధి

**హైదరాబాద్ :**

హైదరాబాద్ దేశంలోనే వందశాతం మురుగునీటి శుద్ధి చేసే తొలి నగరంగా అవతరించబోతోంది. దీనికోసం జలమండలి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్రాల పనులు తుదిదశకు చేరుకున్నాయి. నగరంలోని దుర్గంచెరువు, ముళ్లకత్వచెరువు, రెయిన్ బో విస్టా, ఫతేనగర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తదితర ప్రాంతాల్లో నిర్మిస్తున్న మురుగు నీటిశుద్ధి కేంద్రాలను (ఎస్టీపీ) జలమండలి ఎండీ దానకిశోర్ సందర్శించారు. మొదటి ఎస్టీపీ ట్రయల్ రన్ దశకు చేరుకుంది. ఎస్టీపీల నుంచి దుర్వాసన కట్టడికి టెక్నాలజీ వాడుతున్నారు. సీవరేజీ స్లడ్జ్ ప్రాసెస్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ మహానగరంలో వందశాతం మురుగు నీటిశుద్ధి లక్ష్యంగా జలమండలి ఆధ్వర్యంలో మూడు ప్యాకేజీల్లో రూ.3866.41 కోట్ల వ్యయంతో 31 ఎస్టీపీలను నిర్మిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. ప్రస్తుతం వీటి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 మిలియన్ గ్యాలన్ల మురుగునీరు ఉత్పత్తి అవుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో రోజూ 1650 మిలియన్ గ్యాలన్ల మురుగు నీరు ఉత్పత్తి అవుతుంది. ఈ పరిధిలో ప్రస్తుతం ఉన్న25 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా 772 మిలియన్ గ్యాలన్లు మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. మిగతా 878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రంచేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం



మొదటిదశలో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పత్తయ్యే మురుగును శుద్ధి చేసేందుకు వీటిని నిర్మిస్తున్నారు. ఇందులో 971.50 ఎంఎల్డీల సామర్థ్యంగల 15 ఎస్టీపీలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి జీహెచ్ఎంసీ పరిధిలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు. మిగిలిన ప్రాంతాల్లోని ఎస్టీపీలను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.దుర్గంచెరువు ఎస్టీపీ (7 ఎంఎల్డీల సామర్థ్యం) వందశాతం పనులు పూర్తి చేసుకుందన్నారు జలమండలి ఎండీ దానకిశోర్. గత 20 రోజులుగా ట్రయల్ రన్స్ కూడా జరుపుతున్నామన్నారు. మిగతా ఎస్టీపీల నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చాలా ఎస్టీపీల్లో సివిల్ పనులు పూర్తయినట్లు దానకిశోర్ పేర్కొన్నారు. మరికొన్ని వాటిల్లో ఎలక్ట్రో మాగ్నటిక్ పరికరాలు అమర్చడం, ఇతర సామగ్రి, యంత్రాలు, ఇన్ లెట్, అవుట్ లెట్ పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. వాటినీ పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు దానకిశోర్ వివరించారు.ఎస్టీపీల చుట్టూ నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలనే మంత్రి కేటీఆర్ సూచనలతో దుర్వాసన రాకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు దానకిశోర్. దీనికోసం విదేశీ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్టీపీల నుంచి వెలువడే వ్యర్థాలను సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించే అవకాశం ఉన్నందున, ఈ వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడానికి ఎస్టీపీల్లోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వీటితో పాటు విశాలమైన ఎస్టీపీల ప్రాంగణాల్లో గార్డెనింగ్, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ పనులు తొందరగా పూర్తి చేయాలన్నారు. పనులు జరిగే ప్రాంతంలో, కార్మికులు తగిన భద్రతా చర్యలు పాటించేలా చూడాలని ఆదేశించారు.

# 150 కోట్లతో బాసర అభివృద్ధి

**అదిలాబాద్ :**

బాసర ఆలయం మహిమాన్విత క్షేత్రంగా రూపుదిద్దుకోబోతోంది.ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ జరిగింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమిపూజ చేశారు. రూ.150 కోట్ల నిధులతో బాసరను అద్భుత ఆలయంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించారు.బాసర! జ్ఞానసరస్వతీ అమ్మవారు కొలువైన పుణ్యక్షేత్రం! దేశంలో రెండే రెండు జ్ఞాన సరస్వతి ఆలయాలు ఉన్నాయి. అందులో ఒకటి జమ్మూలో ఉంటే, రెండో ఆలయం తెలంగాణలోని బాసరలో కొలువై ఉంది. జ్ఞాన సరస్వతీ అమ్మవారు-మహాలక్ష్మి, మహాకాళి సమేతులై కొలువు తీరి ఉన్నారిక్కడ. వేద వ్యాసుడు ఈ క్షేత్రాన్ని స్థాపించాడని స్థలపురాణం చెబుతోంది. ఆ తర్వాత కాలంలో ఆలయం నిర్మితమైందని చరిత్ర చెబుతోంది. పుణ్యగోదావరి తీరాన ప్రశాంతమైన వాతావరణంలో ఈ కోవెల అలరారుతోంది. ఈ ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే బాగా చదువుతారని జనం నమ్మకం. జ్ఞానప్రసూనాంబ చేతిలో ఉన్న అఖండజ్యోతికి నూనె సమర్పించడానికి భక్తులు ఆసక్తి చూపిస్తారు. బాసర క్షేత్రానికి నిత్యం పదివేలకు తగ్గకుండా భక్తులు వస్తుంటారు. ప్రతిరోజు అక్షర శ్రీకార పూజలు వందల సంఖ్యలో అవుతుంటాయి. యేటా శరన్నవరాత్రులు కన్నుల పండువగా జరుగుతుంటాయి. ఈ పరిస్థితుల్లో భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపర్చడంతో పాటు ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టింది ప్రభుత్వంరాష్ట్రంలోని ఆలయాలను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్.. నిర్మల్ జిల్లాలోని బాసర ఆలయాన్ని కూడా దివ్యక్షేత్రంగా పునర్నిర్మించడానికి నడుం బిగించారు. సీఎం ఆదేశాల మేరకు బాసర ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమిపూజ చేశారు. అంతకు ముందు ఆలయంలో శ్రీ పీఠం నాచగిరి మధుసూదనంద సరస్వతీ స్వామి సమక్షంలో వివిధ పూజలు చేశారు.బాసర ఆలయ పునర్నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.8 కోట్ల వ్యయంతో 50 ఏసీ గదులను నిర్మించారు. వాటికి ఆన్ లైన్‌లో బుకింగ్ సదుపాయం కల్పించారు. శృంగేరీ పీఠం సూచనల ప్రకారం గర్భగుడి, నాలుగు రాజగోపురాలు, కోనేరు, మాడవీధులన్నీ పునర్నిర్మిస్తారు. యాదాద్రి ఆలయం తరహాలోనే బాసరలో కూడా పూర్తిగా కృష్ణశిలలనే ఉపయోగిస్తారు. గోదావరి దగ్గర భక్తుల పుణ్యస్నానాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మొత్తం రూ.150 కోట్లు ఖర్చుపెట్టి యాదాద్రి తరహాలో బాసరను అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు.బాసర క్షేత్రానికి తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల నుంచి ప్రతీ రోజు భక్తులు వస్తుంటారు. ప్రస్తుతం బాసర వరకు రైల్వే లైన్ ఉంది. తాజాగా ఫకీరాబాద్- భైంసా వరకు నేషనల్ హైవే కూడా మంజూరైంది. ఈ హైవే కూడా అందుబాటులోకి వస్తే, భక్తులు మరింత సులభంగా బాసర చేరుకోవచ్చు. మొత్తమ్మీద మరో వెయ్యి ఏళ్లు అయినా చెక్కు చెదరకుండా బాసరను అత్యద్భుతంగా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు.మాస్టర్ ప్లాన్‌ను సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్తామని, ఆమోదం పొందగానే 15 రోజుల్లో టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామన్నారు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి. మొదటి విడతలో రూ.100కోట్లతో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇప్పటికే రూ. 50 కోట్ల నిధుల్లో రూ.8 కోట్లతో ఆలయ అతిథి గృహాలను నిర్మించినట్టు చెప్పారు. ప్రస్తుతం రూ.42 కోట్లు అందుబాటులో ఉండగా, మరో రూ.50 కోట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఆలయ అధికారులు, అర్చకులు, ఇంజినీర్లతో కలిసి మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి అభివృద్ధి పనులపై చర్చించారు.

# ఇంద్రాదేవికి ఆదివాసీల పూజ

**అదిలాబాద్ :**

ఆదివాసీల ఆరాధ్య దైవమైన ఇంద్రాదేవికి ఆదివాసీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంద్రాదేవి ఆలయం ఇటివలే పూర్తవగా.. కలశం ఎర్పాటుకు ప్రత్యేక పూజలు చేశారు. కలశంతో ఊరేగింపు ఇంద్రవెల్లిలో కన్నులపండువగా కొనసాగింది. ఉదయం 5 గంటల నుంచి భక్తులు ఆలయంలో ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు జరిపించారు. కలశ ఊరేగింపు ఇంద్రవెల్లిలో ప్రధాన రహదారి గుండా కొనసాగింది. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలు వాయిస్తూ.. ఊరేగింపు నిర్వహించారు. మహిళలు డోలు వాయిద్యాలు మధ్య ఇంద్రాదేవి పల్లకితో ఊరేగిస్తూ సాంప్రదాయ నృత్యాలు చేశారు.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో ఇంద్రాదేవికి ఆదివాసీలు ప్రత్యేక పూజల నడుమ నైవేద్యం సమర్పించి కళశం పూజ నిర్వహించారు. పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం ప్రకారం ఆదివాసీలు తమ తాత ముత్తాతల కాలంగా ఇంద్రాదేవిని కొలుస్తున్నారు. అయితే నూతన ఆలయం ఇటివలే పూర్తవగా.. కళశ పూజ కోసం ప్రత్యేకంగా పూజలు జరిపించారు. శని, ఆది వారాల్లో రెండు రోజులపాటు ఇంద్రాదేవికి పగలు రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్రాదేవిని పల్లకిలో ఊరేగించారు. ఆదివాసీలతో పాటు ఇంద్రవెల్లిలో ఉన్న ఆదివాసేతరులు పూజల్లో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో ఇంద్రవెల్లి సర్పంచ్ కోరేంగా గాంధారి, జడ్పీటీసీ అర్క పుష్పలత, ఎంపీటీసీ జాధవ్ స్వర్ణలత పాల్గొని అమ్మవారి పల్లకిని ఊరేగించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కలశ స్థాపన చేపట్టారు. ఇంద్రాదేవి ఆలయ కమిటీ చైర్మన్ చాహకటి నాగోరావు, ఆలయ పూజారి చాహకటి సూర్యరావ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. ఆదివాసీల్లో కొందరు దంపతులు హోమం చేశారు. దీంతో ఇంద్రాదేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఇంద్రాదేవికి మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, జడ్పీటీసీ అర్క పుష్పలత, సర్పంచ్ కోరెంగా గాంధారి, ఎంపీటీసీ జాదవ్ స్వర్ణలత, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేడ్మ భోజ్జు పటేల్, పీఎసీయస్ చైర్మన్ మారుతి దంపతులు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, ప్రధాన కార్యదర్శి పెందుర్ పుష్పరాణి అర్జున్, మండల అధ్యక్షుడు భారత్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పుర్క చిత్రు, ఈ ఉత్సవాలలో పాల్గొని ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ప్రజలు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు సహపంక్తి భోజనాలు చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన దేవ సాని ఆదిత్య రెడ్డి

**బద్వేలు**

బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు ఎస్సీ హాస్టల్ వద్ద వైయస్సార్సీపి యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, తోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు అధికారుల చేతల మీదుగా మంచినీటి ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు అనంతరం ప్రజలకు ఉచిత మజ్జిగ ను దేవసాని ఆదిత్య రెడ్డి చేతుల మీదుగా వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ చాపాటి సాయి, కౌన్సిలర్లు దుద్దుకూరు సత్యనారాయణ, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు, సింగ సాని శివయ్య. ప్రతాప్ కుమార్, నిమ్మకాయల గురివిరెడ్డి, రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, సరిటాల మౌలాలి, కొలిశెట్టి కొలిశెట్టి సత్యనారాయణ, పలువురు నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

## లాల్ గడి మలక్పేటలో దారుణ హత్య

**మేడ్చల్**

మేడ్చల్ జిల్లా లాల్ గడి మలక్ పేటలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ మధ్య గొడవ హత్యకు దారి తీసింది. నేనే హత్య చేసానని చెప్పి పరారీ అయినా మరో సెక్యూరిటీ గార్డ్. ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ మధ్య గొడవ హత్యకు దారి తీసింది. మృతుడు అస్సాం కు చెందిన శ్రీ ప్రొబిన్ గా పోలీసులు గుర్తించారు. నిందితుడు లాల్ గడి మలక్ పేట్ గ్రామ పరిధిలోని హై టెక్ సీడ్ కంపెనీలో గత ఏడాదిగా సెక్యూరిటీ గార్డ్స్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. అయితే అదే కంపెనీలో పనిచేసే తితారాం చేతిలో శ్రీ ప్రొబిన్ హత్యకు గురైనట్లు తెలిపారు. నిందితుడు కత్తితో గొంతు కోసి చంపి భావిలో పడవేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. శామీర్ పేట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం కోసం తరలించారు.

## చెన్నకేశవ అలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

**రంగారెడ్డి**

శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ వద్ద శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రతిష్టాపన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్న గోల్కొండ వద్ద చారిత్రక పురాతన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తొలగించి పునర్నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో నూతన ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఈ రోజు స్వామి వారి మూల విరాట్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ కు డీఎస్ రాజీనామా

**నిజామాబాద్**

కాంగ్రెస్ పార్టీ కి సీనియర్ నేత డి శ్రీనివాస్ రాజీనామా చేసారు. ఈ మేరకు అయన ఏ ఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జుల ఖర్గే కు లేఖ రాసారు. తన తనయుడు సంజయ్ చేరిక సందర్భంగా అభినందించేం దుకు గాంధీ భవన్ వెళ్తే మెడలో కండువా వేశారు. అనారోగ్యం తో బాధపడుతున్న తనను రాజకీయాలు, వివాదాల్లో లాగకండి. పార్టీ లో చేరినట్లు భావిస్తే ఇది రాజీనామా లేఖగా భావించి ఆమోదించండని అయన కోరారు.

## వైయస్సార్ ఆసరా సంబరాలు

**బద్వేలు**

వైయస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు భాగంగా సోమవారం బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా మండల ఇన్చార్జులు, మండల కన్వీనర్లు,మండల నాయకులు, గృహ సారధులు,వాలంటీర్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను కాంగ్రెస్ లో చేరలేదు

**హైదరాబాద్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఃఖీూ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న ధర్మపురి శ్రీనివాస్ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలొచ్చాయి. రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో ఆూకు సీనియర్ నేతలు వీహెచ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంపై స్పష్టతనిస్తూ ధర్మపూరి శ్రనివాస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున కర్గేకు లేఖ రాశారు. ఈ నెల 26వ తేదిన తన కుమారుడు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆశీస్సులు అందజేయడానికి గాంధీభవన్ కు వెళ్లగా తనకు కండువాలు కప్పడంతో మళ్లీ పార్టీలో చేరినట్లు మీడియాలో ప్రచారం వచ్చిందని తెలిపారు.

## మీరు ఎప్పటికి సావర్కర్ కాలేరు

**న్యూఢిల్లీ**

రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఫైర్ అయ్యారు. రాహుల్ కల్లో కూడా సావర్కర్ అవ్వలేరని సెటైర్ వేశారు. దేశంపై ప్రేమ, గౌరవం ఉన్న వాళ్లే ఆ స్థాయికి చేరుకుంటారని విమర్శించారు. బ్రిటీష్ వాళ్లకు సావర్కర్ సారీ చెప్పారంటూ గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపైనా బీజేపీ తీవ్రంగా మండి పడింది. ఇప్పుడు మరోసారి రాహుల్ సావర్కర్ ప్రస్తావన తీసుకురావడంపై విమర్శలు చేస్తోంది. రాహుల్ గాంధీజీ..మీరు కల్లో కూడా సావర్కర్ అవ్వలేరు. ఆయనలా అవ్వాలంటే ఎంతో అంకిత భావం ఉండాలి. దేశంపై ప్రేమ, నిబద్ధత ఉండాలి. ఎన్నేళ్లు ఎదురు చూసినా మీరు ఆ స్థాయికి ఎదగలేరు. ఆయన మీలా ఎప్పుడూ విదేశాలకు వెళ్లిపోలేదు. నా దేశంలో ధర్మాన్ని కాపాడండి అంటూ విదేశీయులను అడగలేదు. "భరత మాత సంకెళ్లు తెంచేందుకు రాహుల్ బ్రిటన్‌కు వెళ్లారంటూ ఎద్దేవా చేశారు అనురాగ్ ఠాకూర్. వీర్ సావర్కర్‌పై తరచూ ఇలాంటి అభ్యంతరక వ్యాఖ్యలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ సావర్కర్‌ను ప్రశంసిస్తూ రాసిన లేఖనూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సావర్కర్ పాత్ర ఎప్పటికీ మరిచిపోలేమని ఇందిరా గాంధీ చెప్పారంటూ ఆ లెటర్‌ను షేర్ చేశారు.

# ఎమ్మెల్సీ కవిత కేసు మూడు వారాలపాటు వాయిదా

### సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉల్లఘించి... తనని విచారిస్తున్నారు పిటిషన్‌లో కోరిన కవిత

**న్యూఢిల్లీ**



ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. సాక్షిగా పిలిచిన మహిళను తమ ఇంటి వద్ద లేదా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని పిటిషన్‌లో కవిత కోరారు. సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉల్లఘించి... తనని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారిస్తున్నారని కవిత పేర్కొన్నారు. విచారణ సందర్భంగా... ఈడీ అధికారులు మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. గతంలో పలు ఉదాహరణలు ఉన్నాయని కవిత తెలిపారు. ఈడీ అధికారులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురి చేసిందని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈడీ అధికారులు కొంత మంది నిందితుల పట్ల ప్రవర్తించిన తీరు తనని ఆందోళనకు, భయానికి గురి చేస్తోందని తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో, సీసీ టీవీ కెమెరాల నిఘాల్లోనే విచారణ చేపట్టేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కవిత దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ అజయ్ రాస్తోగి, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం పై విచారణ చేపట్టింది.

మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో దాఖలు చేసిన నళినీ చిదంబరం పిటిషన్‌కు సుప్రీంకోర్టు ట్యాగ్ చేసింది. కవిత తన పిటిషన్‌లో సరికొత్త అభ్యర్థన చేశారు. మద్యం పాలసీ కేసు విచారణ కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రమ్ చౌధురి కవిత తరఫున వాదనలు వినిపించారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఒక మహిళగా తనకు ఉన్న హక్కులను ఈడీ కాలరాస్తోందంటూ సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ తనకు పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం జారీచేసిన నోటీసులు సీఆర్‌పీసీ సెక్షన్ 160కి విరుద్ధంగా ఉన్నాయని, వాంగ్మూలం నమోదు చేసేప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రీకరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కవిత ఆ పిటిషన్‌లో కోరారు. తన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, జారీ చేసిన జప్తు నోటీసులను రద్దు చేయడంతో పాటు.. ఫోన్‌ను సీజ్ చేయడం చెల్లదని ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌ను నళినీ చిదంబరం వర్సెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుకు జత చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేదిల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. తొలుత శుక్రవారం విచారణ జరుపుతామని చెప్పినా.. ఆ తర్వాత తదుపరి విచారణ తేదీని 27గా ప్రకటించింది. కాగా.. కవిత ఇప్పటికే ఈడీ ఎదుట మూడుసార్లు హాజరై.. తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.

# కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ చేతులు కలుపనుందా?

**హైదరాబాద్ :**

లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌తో ఒక్కసారిగా బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైంది. ఇలా రాష్ట్రంలో అనేక సమస్యలు ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ విషయంలో చేసిన అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని భావిస్తున్నారు కేసీఆర్. రాహుల్ గాంధీకి మద్దతు ఇస్తూ కేసీఆర్ చేసిన ప్రకటనతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌తో మైత్రి కన్ఫామ్ అన్న ప్రచారం సాగుతోంది. మరోవైపు.. గులాబీ దళపతి సిగ్నల్ ఇవ్వకుండానే వామపక్షాలు కలిసి పోటీ చేసేందుకు కసరత్తు ప్రారంభించాయి. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో బీఆర్ఎస్ క్యాడర్‌లో ఏం జరగబోతోందన్న అయోమయం నెలకొంది. ఇప్పటికే రెండుసార్లు విచారించిన ఈడీ.. తదుపరి విచారణ తేదీని హోల్డ్‌లో పెట్టింది. ఈ లోగా కింది స్థాయి క్యాడర్ నుంచి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీలో అయోమయం ఏర్పడింది. దీని నుంచి గట్టెక్కడానికి ముఖ్యమంత్రి నేరుగా రంగంలోకి దిగారు. ఆత్మీయ సమ్మేళనాల పేరిట మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూనే.. ఇంకోవైపు క్యాడర్‌ను కాపాడుకునే పనిలో పడ్డారు అధినేత. దీనిలో భాగంగా తెలంగాణ సమాజాన్ని ఉద్దేశిస్తూ ఈనెల 19న సుధీర్ఘ లేఖ రాశారు. ఒకప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో నెలకొన్న అనేక సమస్యలు, ఇబ్బందులను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రజలకు రాసిన లేఖలో సీఎం కేసీఆర్ ప్రస్తావించారు.

#### ఆత్మీయ సమ్మేళనాల్లో తీవ్ర అసంతృప్తి

అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగినా.. ఫలితం లేకపోయింది. ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజకవర్గల్లో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో తీవ్ర స్థాయిలో అసంతృప్తి బయట పడింది. పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్న వారికి తగిన ప్రాధాన్యత లేకపోవడంతో మంత్రి తలసాని లాంటి వాళ్ళను ఏకాకంగా ఆత్మీయ సమ్మేళనంలోనే కడిగి పడేసారు కార్యకర్తలు. మరోవైపు.. టికెట్ల కోసం అసమ్మతి నేతలు స్వరం పెంచుతున్నారు. సిట్టింగ్‌లు, ఆశవాహులు పక్క చూపులు చూడటంతో గందరగోళం నెలకొంది. ఇప్పటికే కొన్ని విషయంలో ప్రభుత్వం వ్యతిరేకత మూటగట్టుకుంది. ఇప్పుడు ఇలా ఒక్కొక్కటిగా సమస్యలు బయటపడుతుండటంతో నేతల్లో కలవరం మొదలైంది.

ఇక పేపర్ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వానికి భారీగా నష్టం తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీ దూకుడు పెంచాయి. రాష్ట్రవ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ కార్యాచరణ సిద్ధం చేస్తుండగా.. నిరుద్యోగ యువతకు మద్దతుగా బీజేపీ రంగంలోకి దిగింది. శుక్రవారం కాంగ్రెస్ చేపట్టిన ఓయూ నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడంతో వారమంతా ఆందోళనలు చేయాలని నిర్ణయించింది కాంగ్రెస్. ఇక బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ నిరసన గళంతో సర్కార్ మీద మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

# రైతులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా

**"రైతులుమరియు ప్రజా ప్రజా నిధులు ఆర్డీవో కు వినతి పత్రం**

**పత్తికొండ**




పత్తికొండ చెరువు ను వైసీపీ నాయకుడు కబ్జా చేసిన ఘటనపై స్థానిక ఆయకట్టు రైతులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పత్తికొండ నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కబ్జా చేసినటువంటి వైసీపీ నాయకుడు సాబ్దిన్ నూర్భాషపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన పత్తికొండ చెరువు చాలా పురాతనమైన చెరువు అని చాలా గ్రామాలకు త్రాగు, సాగునీరుకు భూగర్భ జలాలు పెరిగేందుకు ఉపయోగ పడే చెరువు అన్నారు. వైసిపి పార్టీకి చెందిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గత నాలుగు సంవత్సరాలుగా చెరువులు నింపుతామని చెబుతున్నారు కానీ నింపిందే లేదు కానీ వైసీపీ వాళ్ళ పార్టీ నాయకులు చెరువును కబ్జా చేసేందుకు మొదలుపెట్టారు. అధికార పార్టీకి చెందిన సాబ్దిన్ నూర్ భాషా గద్దలు వాలినట్టు వాలి చెరువులు కుంటలు కబ్జాలు చేస్తున్నారని అన్నారు అధికారులు వైసిపి వాళ్ళు ఏమి చెప్తే అది చేస్తూ కబ్జాకు సహకరిస్తున్నారు చెరువుకు సంబంధించి సాబ్దిన్ నూర్ భాషా చెరువు తూములను, కడుగొమ్ములను కబ్జా చేసి ఆరు అడుగుల మేర మట్టి వేసి పూడ్చి వేశాడు. ఇతడు ఆక్రమణలు చేసి కబ్జా చేస్తూ అధికారుల ద్వారా పట్టాలు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఇతనిపై చర్యలు తీసుకోక పోతే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు ఇప్పటికైనా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించి చెరువును కబ్జా చేసిన సాబ్దిన్ నూర్ భాషా పై చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారుల సహాయంతో చెరువును కబ్జా చేసి రాత్రికి రాత్రి తుములను కడుగోమ్మలను పూడ్చి వేస్తుంటే అధికారులు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. అనంతరం ఆర్డిఓ మోహన్ దాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది

**హైదరాబాద్**

బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకోని మాట్లాడితే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ాఆఖీఈ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర శాఖలను ఆదేశించిన తర్వాత, కూడా తెలంగాణ ప్రభుత్వం మోడీ ప్రభుత్వంపై నిందలు వేస్తోందంటూ మండిపడ్డారు. ాఆఖీఈకి భారత ప్రభుత్వ సహకారం 75%.. ఇది నిజం కాదని చెప్పగలరా అంటూ సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. ఒకవైపు, భారత ప్రభుత్వాన్ని నిందిస్తూనే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రైతులకు నష్టపరిహారం అందించాలని కేసీఆర్ ప్రభుత్వం మెమో జారీ చేసిందంటూ గుర్తుచేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం ప్రకటన విడుదల చేశారు. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయ నిధుల (ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్) కింద 2014 నుంచి కేంద్రం.. తెలంగాణ రాష్ట్రానికి రూ.3,069.87 కోట్లు కేటాయించిందని, అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఇంకా నిధులు అందలేదని చెబుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. అధునాతన సాంకేతిక యుగంలో, ఃఖీూ ప్రభుత్వం కేంద్ర నిధులపై వాస్తవికతను కప్పిపుచ్చలేకపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్‌డిఆర్ఎఫ్ కింద పంట నష్టపరిహారం అందజేస్తామని కె.చంద్రశేఖరరావు ప్రభుత్వం మెమో జారీ చేసిందని వివరించారు. ఇందులో కేంద్రం తన వాటాలో 75 శాతాన్ని మంజూరు చేసిందని, బీఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని బహిరంగంగా గుర్తించాలని ఆయన సూచించారు. రాజకీయ కారణాలతో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను నిలిపివేశారని, అయితే పంటల బీమాకు ప్రత్యామ్నాయ పథకాన్ని ప్రవేశపెట్టడంలో విఫలమయ్యారని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీంతో రైతులు పంట నష్టపరిహారం పొందలేకపోతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీఎంఎఫ్‌బీవైని అమలు చేసి ఉంటే రైతులకు పరిహారం సముచితంగా అందేదని కిషన్ రెడ్డి వివరించారు

## దేశంలో 10వేలకు పైగా యాక్టివ్ కేసులు

**ముంబై**

కరోనా వేరియంట్ కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. పరీక్షలు పెంచడంతోపాటు.. సౌకర్యాలను మెరుగుపర్చుకోవాలని.. మాస్కులు ధరించాలని సూచించింది. కాగా.. దేశంలో కరోనా కేసులు వరుసగా రెండోరోజు 18వందలకు పైనే నమోదయ్యాయి. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య పది వేల మార్క్‌ను దాటింది. ప్రస్తుతం 10వేల 300 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో ఆరుగురు మరణించారు. దేశంలో 2020 ఏప్రిల్ తర్వాత 2022 నవంబర్‌లో యాక్టివ్ కేసులు పదివేల దిగువకు పడిపోయింది. అప్పటి నుంచి పదివేల మార్క్‌ను దాటడం ఇదే ప్రథమం. దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు వేగంగా పెరగడానికి చీః 1.16 వేరియంట్ కారణమని నిపుణులు చెబుతున్నారు. ఐదు నెలల తర్వాత ఈ స్థాయిలో పాజిటివ్ కేసుల్లో పెరుగుదల కనిపిస్తుండడం ఇదే ప్రథమం. దేశంలో అత్యధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్న రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలతో కేంద్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది. కరోనా వైరస్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ దిశానిర్దేశం చేయనుంది. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు పరీక్షలు, ట్రాకింగ్, చికిత్స, వ్యాక్సినేషన్‌పై దృష్టి సారించాలని రాష్ట్రాలకు సూచించింది.

## మూడు నెలల సమయం కావాలంటూ సుప్రీంకు కేంద్రం లేఖ

**న్యూఢిల్లీ :**



పోలవరం ముంపుపై దాఖలైన పిటిషనర్ల విచారణను వాయిదా వేయాలని సుప్రీంకోర్టును కేంద్ర ప్రభుత్వం కోరింది. మూడు నెలల పాటు విచారణను వాయిదా వేయాలని కోరుతూ లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు వల్ల వరద ముంపు తలెత్తుతున్నందున దానికి పరిష్కార మార్గాలు చూపాలని ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లు సోమవారం మరోసారి విచారణకు రాబోతున్న తరుణంలో కేంద్రం ఈ లేఖ రాసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం కసరత్తు జరుగుతోందని, తుది నివేదిక అందించడానికి మరికొంత సమయం అవరసం అని పేర్కొంది. ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సంయుక్త సమావేశం ఇంకా సంప్రదింపుల స్థాయిలోనే ఉందని సుప్రీంకోర్టుకు తెలిపింది. పొరుగు రాష్ట్రాల్లో ముంపుపై కేంద్రం జోక్యం చేసుకోవాలని, భాగస్వాములతో సమావేశం నిర్వహించాలని, అవసరం అయితే ప్రభావిత రాష్ట్రాలు సీఎంలు కూర్చొని మిగిలిపోయిన సమస్యలు పరిష్కరించుకోవాలని గతేడాది సెప్టెంబర్ 6వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తుది నివేదిక అందించడానికి మూడు నెలల సమయం కావాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానానికి కేంద్రం లేఖ సమర్పించింది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# సంగారెడ్డి కలెక్టరేట్ లో సీపీఆర్ శిక్షణ

**సంగారెడ్డి**

సంగారెడ్డి కలెక్టరేట్ లో సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం. జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ శరత్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి, సంగారెడ్డి జిల్లా జిఖ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, ఎస్పీ రమణ కుమార్ తదితరులు పాల్గోన్నారు.
మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ మన శరీరంలో అన్ని భాగాలకు విశ్రాంతి ఉంటుంది కానీ, గుండెకు మాత్రం ఉండదు. మనం నిద్రిస్తున్నా కూడా మన గుండె పని చేస్తూ ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న గుండెలు ఆగిపోతున్నాయి. సడెన్ కార్డియాక్ అరెస్టులు (ఎస్.సి.ఎ). హార్ట్ స్ట్రోక్లు పెరుగుతున్నాయి. ఇది ఎంతో ఆలోచించాల్సిన విషయం. మన కళ్లముందే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చూస్తున్నాం. సమయం, సందర్భం, చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఎవరికైనా సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చే అవకాశం ఉంటుంది. ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఆర్ పై అవగాహన కల్పించాలని, శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్, హార్ట్ అటాక్ రెండూ ఒకటే అని చాలా మంది అనుకుంటారు. కాని వైద్యనిపుణులు చెబుతున్న దాని ప్రకారం, అవి రెండూ వేర్వేరు. సడెన్ కార్డియాక్ అరెస్ట్.. అంటే అనుకోని ప్రమాదాలు, దుర్ఘటనలు జరిగినప్పుడు మనిషి సైక్లాజికల్ షాక్సికి గురవుతాడు. ఈ సమయంలో హృదయ స్పందనలో తేడా వస్తుంది. గుండె లయ తప్పి ఆగిపోతుందని అన్నారు. ఈ సమయంలో మనిషి స్పందించడు, శ్వాస ఆగిపోతుంది. ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శ్వాసను అందించడం వల్ల గుండె మరియు ఊపిరితిత్తులు తిరిగి పని చేస్తాయి. దీన్నే సీపీఆర్ అంటారు. దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అంటారు. ఇంత చేసినా కొన్ని సార్లు




గుండె స్పందించదు ఆ సమయంలో ఆటోమేటిక్ ఎక్స్ టర్నల్ డెఫిబ్రిలేటర్స్ (ఏఈడీ) అనే వైద్య పరికరం ద్వారా ఛాతి నుంచి గుండెకు స్వల్ప మోతాదులో ఎలక్ట్రిక్ షాక్ ఇవ్వడం ద్వారా గుండె తిరిగి పని చేసేలా చేయడం సాధ్యమవుతుంది. జిమ్ చేస్తూ, పనులు చేస్తూ, డ్యాన్స్ చేస్తూ, నడుస్తూ కొంత మంది సడెన్గా పడిపోవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి వీడియోలు సోషల్ మీడియాలో, టీవీల్లో చూస్తున్నాం. సిపిఆర్ తెలిసిన వారు ఉంటే సీపీఆర్ చేసి వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. దేశ వ్యాప్తంగా, ఆసుపత్రుల బయట ప్రతి రోజు దాదాపు 4000 సడెన్ కార్డియాక్ అరెస్టు జరుగుతుండగా, ఇందులో 90శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 75శాతం ఆసుపత్రుల బయట జరుగుతుండగా, 15 శాతం పబ్లిక్ ప్లేసుల్లో జరుగుతున్నాయి. ప్రాణాపాయంలో ఉన్న వారికి సీపీఆర్ చేసేందుకు చదువు అవసరం లేదు. మెడికల్ పరిజ్ఞానం అవసరం లేదు. వయస్సుతో సంబంధం లేదు. ఎవ్వరైనా సిపిఆర్ చేసి ప్రాణాన్ని కాపాడవచ్చు. దీని మీద సమాజంలో అవగాహన లేదు. ఎవరూ దృష్టి సారించడం లేదు. ఇది కూడా ప్రాథమిక చికిత్సలో భాగమేనని అన్నారు. శరీరంలో మెదడు అత్యంత సున్నితమైనది. ఆక్సిజన్ అందకపోతే మెదడు ఎక్కువ సేపు పని చేయదు. త్వరగా చెడిపోతుంది. అందువల్ల మెదడుకు ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని వెంటనే అందించాలి. అందుకు వెంటనే సిపిఆర్ చికిత్స ప్రారంభించాలని అన్నారు. ఇందులో భాగంగా, పారామెడికల్ సిబ్బందితో పాటు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పోలీసు, కమ్యూనిటీ వాలంటీర్లు, ఉద్యోగులు, రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ల ప్రతినిధులు, సిబ్బంది, కమర్షియల్ కాంప్లెక్స్ వర్కర్స్ ఇలా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులకు సిపిఆర్ మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందుకు గాను ప్రతి జిల్లాకు ఐదుగురు మాస్టర్ ట్రైనర్ను ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ మాస్టర్ ట్రైనర్లుగా జిల్లాలకు 5గురు చొప్పున ఉంటూ, జిల్లాల్లో మిగతా సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ప్రతీ మాస్టర్ ట్రైనర్ రోజుకు 3 బ్యాచుల చొప్పున 60 మందికి మొత్తంగా వారానికి 300 మందికి శిక్షణ ఇవ్వబోతున్నాని అన్నారు.

వైద్య విభాగంలో 1240 మెడికల్ ఆఫీసర్లు, 1300 స్టాఫ్ నర్సులు, 8500 ఏఎన్ఎంలు, 26,000 నుంచి ఆశాలకు ఇలా అందరికీ శిక్షణ ఇస్తున్నాం.

దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. దీని కోసం రూ. 15 కోట్లతోఅవసరమైన 1262 ఏఈడి మిషన్లు ప్రొక్యూర్ చేసుకోని, అన్ని సిహెచ్సిలు, యూపీహెచ్సీలు, బస్తీ దవాఖానల్లో ఏర్పాటు చేయబోతున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ . ఒక గొప్ప ఆలోచన చేసి సీపీఆర్ ట్రైనింగ్ ప్రారంభించారు. రిజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయితే, అక్కడే ఉన్న పోలీసు కానిస్టేబుల్ రాజశేఖర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి అతని ప్రాణాలు కాపాడారు. అదే విధంగా, ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చేందుకు వరంగల్ కలెక్టరేట్ కు వచ్చి, ఒక్కసారిగా కుప్పకూలిపోయిన వ్యక్తికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తక్షణం స్పందించి సీపీఆర్ చేసి ప్రాణం కాపాడారు. వీరిని సన్మానించాము. అపార్ట్మెంట్స్, మాల్స్, జనాలు ఎక్కువగా ఉండే నిర్మాణాల్లో ఎ ఇ డి మిషన్లు తప్పని సరి చేసేలా జీఓ తెస్తున్నాం. ఇక నుండి కూడా సి పి అర్ శిక్షణ పొందిన మా సీపీఆర్ వారియర్స్.. సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి తక్షణ ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతారు. మీలో ఒకరిగా, మీ మధ్యలో ఉంటూనే, ఆపద సమయంలో తక్షణం స్పందించి ఆదుకుంటారనీ ఆకాంక్షిస్తున్నానని మంత్రి అన్నారు

## ప్రయాణికులకు అందుబాటులోకి కొత్త ఏసీ స్లీపర్ బస్సులు

**హైదరాబాద్**

హైదరాబాద్ ఎల్బీనగర్లోని విజయవాడ మార్గంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం కొత్త ఏసీ స్లీపర్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ హంగులతో తొలిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తీసుకువస్తోంది. మొదటి విడతగా 16 ఏసీ స్లీపర్ బస్సులను వాడకంలో తెస్తోంది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన ఈ బస్సులు సోమవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులను సంస్థ నడపనుంది. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కొత్త సూపర్ లగ్జరీ 630 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 8 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ 4 బస్సులను సంస్థ ప్రారంభించింది. వాటికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలోనే సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు అత్యాధునిక హంగులతో కొత్త ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా నామకరణం చేసింది. ఈ కార్యక్రమానికి టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరైనారు

# ఇంటి పెద్ద కొడుకు కేసీఆర్

### ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని

**హైదరాబాద్**

సనత్ నగర్ నియోజకవర్గం అమీర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ పాల్గోన్నారు.
మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత అభివృద్ధి జరిగిందని.. మీకు తెలుసు. గత 75 పాలించిన పాలకులు.. ఏనాడు 24 గంటలు విద్యుత్ ఇవ్వలేదు. మంచినీటి సమస్య పట్టించుకోలేదని అన్నారు. ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ క్రింద ఒక లక్ష 116 రూపాయలు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వాదేనని అన్నారు. ఇంటి పెద్ద కొడుకు మన కేసీఆర్. ప్రతి నెల వృద్ధులకు 2000 పెన్షన్ ఇస్తున్నాడు. ఇల్లు లేని వారికి మన ప్రభుత్వం కొత్త పథకం తీసుకొచ్చింది సొంత జాగా ఉంటే ఇళ్లు కట్టుకోవడానికి మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఎన్నికల సమయంలో తాత్కాలిక ఆవేశాలకు లోనై నిర్ణయాలు తీసుకోకూడదు. పని చేసే వారిని ఓడించడం వల్ల మీరే నష్టపోయారు అన్న విషయం ఇప్పటికైనా తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తున్నాను. 8 ఏళ్లలో మన ముఖ్యమంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని అన్నారు. మీరు గెలిపించిన పార్లమెంటు సభ్యులు 4 సంవత్సరాలలో ఎప్పుడైనా మిమ్మల్ని కలిశాడా. గతంలో నియోజకవర్గ పరిధిలో వందమందికి దళిత బంధువు ఇచ్చాం. ఈసారి నియోజకవర్గ పరిధిలో 1150 మందికి దళిత బంధువు ఇస్తామని అన్నారు.

# మేనల్లుడికి రూ.8 కోట్ల బహుమతి

**జైపూర్ :**

పెళ్లిలో మైరా సంప్రదాయాన్ని పాటిస్తూ రికార్డ్ సృష్టించిన మేనమామల గురించి ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రాజస్థాన్లోని నాగౌర్ జిల్లా మరోసారి పతాక శీర్షికల్లో నిలిచింది. జిల్లాలో ఆదివారం జరిగిన ఓ పెళ్లిలో 6 మంది అన్నదమ్ములు తమ మేనల్లుడికి రూ.8 కోట్ల బహుమతిని పెళ్లి జరిపించడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. పెళ్లి కొడుకైన మేనల్లుడు కోసం.. మేన మామలు అందరూ మైరా నింపడానికి ఒక ప్లేట్లో నగదు, నగలతో వచ్చారు. ప్రస్తుతం జిల్లాలో ఇదే అతిపెద్ద మైరా అని చెబుతున్నారు. వాస్తవానికి.. నాగౌర్లోని ధింగ్సార గ్రామంలో.. మెహ్రియా కుటుంబం సాంప్రదాయం ప్రకారం మైరాను తీసుకుని కార్లు, ట్రాక్టర్లు, ఒంటెల బండ్లు .. ఎద్దుల బండ్లు సహా అనేక వాహనాలమీద పెళ్ళికి బయలు దేరారు. ఇలా మైరాను ఊరేగింపుగా సుమారు రెండు కిలోమీటర్లు తీసుకుని వెళ్లారు.నాగౌర్లోని డింగ్సార గ్రామానికి చెందిన మెహ్రియా కుటుంబంలోని అర్జున్ రామ్ మెహ్రియా, భగీరథ్ మెహ్రియా, ఉమ్మెదరమ్ మెహ్రియా, హరిరామ్ మెహ్రియా, మెహ్రమ్ మెహ్రియా, ప్రహ్లాద్ మెహ్రియా తన మేనల్లుడుకి ఇవ్వాల్సిన మైరాతో కలిసి తమ ఏకైక సోదరి భన్వారీ దేవి ఇంటికి చేరుకున్నారు. సుభాష్ గోదారలో ఈ వివాహం జరిగింది. ఈ మెహ్రియా కుటుంబం ,శ్రీమంతులుగా తెలుస్తోంది. వీరి ఫ్యామిలీకి ఆస్తులున్నాయి. ప్రభుత్వ ఒప్పందాలు, వ్యవసాయంతో సంబంధం కలిగి ఉంది.ప్లేటులో 2.21 కోట్ల నగదు అదే సమయంలో మైరాలో భాగంగా ఒక ప్లేట్లో రెండు కోట్ల 21 లక్షల రూపాయల నగదును ఉంచగా, దీనితో పాటు కిలోకు పైగా బంగారం, 14 కిలోల వెండిని కానుకగా ఇచ్చారు. అదే సమయంలో గోధుమలతో నింపిన ట్రాక్టర్-ట్రాలీని కూడా ఇచ్చారు. మైరాలో భాగంగా మొత్తం రూ. 8 కోట్ల 1 లక్ష గిఫ్ట్ గా ఇవ్వగా అందులో 2.21 కోట్ల నగదు ఉంది.రూ.10 వేలు పెట్టుబడితో తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించి.. ఏడాదికి రూ.25 లక్షలు సంపాదిస్తున్న రైతు..మెహ్రియా కుటుంబానికి చెందిన వ్యక్తులు ఉదయం 10 గంటలకు తమ సోదరి ఇంటి వద్ద మైరాను నింపడానికి ట్రాక్టర్పై టెంట్ వేసుకుని మరీ పాటలు పడుతూ.. డ్యాన్స్ చేస్తూ ఊరేగింపుగా బయలు దేరారు. రహదారిపై 2 కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు ఈ మేరలో సందడి చేశాయి. అదే సమయంలో.. అక్కడ ఉన్న ప్రతి అతిథికి ఒక వెండి నాణెం కూడా గిఫ్ట్ గా ఇచ్చారు.అక్క పేరు మీద 100 బిగాల భూమి మెహ్రియా కుటుంబానికి చెందిన 6 మంది సోదరులు తమ సోదరి కోసం 4 కోట్ల 42 లక్షల రూపాయల విలువైన 100 బిగాల భూమిని కూడా ఇచ్చారు. ధింగ్సారా గ్రామంలో మైరా నింపిన తర్వాత,.. తమ సోదరి అవసరాలన్నీ తీర్చిన సోదరుల గురించి ప్రతిచోటా చర్చించుకుంటున్నారు. విశేషమేమిటంటే, మార్వార్లోని నాగౌర్లో పెళ్లికి ముందు మైరా నింపే సంప్రదాయం అతి పురాతనమైంది. మైరా గురించి అనేక పౌరాణిక ఇతిహాస కథలున్నాయి. వీటి ప్రకారం మొఘల్ కాలంలో, ఖిన్యాల జాట్లు, జయల్ లిచ్మా గుజ్రీని తమ సోదరిగా భావించి.. మైరా ను ఇచ్చే సాంప్రదాయం మొదలైంది. ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది.

# సీబీఐ తీరుపై సుప్రీం ఫైర్..

**న్యూఢిల్లీ :**

వైఎస్ వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. దర్యాప్తు వేగంగా సాగటం లేదని.. దర్యాప్తు అధికారులు మార్చాలని కోరుతూ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిర్వహించిన సర్వోన్నత న్యాయస్థానం వివేకా హత్య కేసును ఇంకా ఎంత కాలం విచారణ చేస్తారని ప్రశ్నించింది. సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. సీబీఐ తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ రిపోర్టులో ఎలాంటి పురోగతి లేదని అసహనం వ్యక్తం చేసింది. తదుపరి దర్యాప్తు పేరుతో ఎంతకాలం సాగదీస్తారని ధర్మాసనం నిలదీసింది. విచారణ అధికారిని మార్చాలని ఆదేశించింది. అయితే రామ్ సింగ్ను మాత్రం కొనసాగించాలని తెలిపింది.కేసు అంతా... రాజకీయ దురుద్దేశ్యంతో కూడినదేనని రిపోర్ట్లో రాశారని జస్టిస్ ఎంఆర్ షా పేర్కొన్నారు. హత్యకు గల ప్రధాన కారణాలు, దాని వెనుక ఉన్న ఉద్దేశాలు బయటపెట్టాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణాధికారిని మార్చాలని.. లేదా ఇంకో అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఇప్పుడున్న అధికారి కూడా కొనసాగుతారని తెలిపింది.స్టేటస్ రిపోర్టులో ఎక్కడ చూసినా రాజకీయ వైరం అని మాత్రమే రాశారని.. విస్తృత స్థాయిలో ఉన్న కుట్ర గురించి ఏమాత్రం దర్యాప్తు చేసినట్టు లేదని అసహనం వ్యక్తం చేసింది. మెరిట్స్ మీద ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని తెలిపింది. సీబీఐ డైరక్టర్ నుంచి తగిన ఆదేశాలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి

**తుగ్గలి**



మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం రాజకీయాలపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్చించినట్లు తెలియజేశారు. అలాగే నియోజవర్గంలోనే వైయస్సార్సీపి పార్టీ నాయకులు,కార్యకర్తలు యోగక్షేమాల పై కూడా చర్చించినట్లు తెలియజేశారు.అంతేకాక పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన వాటిపై కూడా చర్చించినట్లు తెలుస్తుంది.2024లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే పని చేస్తామని ఆయన తెలిపారు.అలాగే నాయకులు,కార్యకర్తల సమస్యలను కూడా ముఖ్యమంత్రి కి వివరించినట్లు తెలిపారు.నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు.త్వరలో పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తమకు హామీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చినట్లు తెలిపారు.అలాగే తుగ్గలి మోహన్ రెడ్డి ,తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి లు కూడా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు.

# యడియూరప్ప ఇంటిపై రాళ్లదాడి

**బెంగళూరు :**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. బంజారా వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు శివమొగ్గలోని ఆయన ఇంటిపై రాళ్లు రువ్వారు. వేలాది మంది రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. యడియూరప్ప, సీఎం బసవరాజు బొమ్మై దిష్టి బొమ్మలు దహనం చేశారు. షెడ్యూల్ తెగల రిజర్వేషన్ కోటాలో మార్పులు చేసింది ప్రభుత్వం. ఈ మార్పులను వ్యతిరేకిస్తూ నిరసనలు చేపడుతున్నారు. ఒక్కసారిగా ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ అల్లర్లలో ఓ పోలీస్ గాయపడ్డారు. రిజర్వేషన్ కోటాలో మార్పులు అవసరం అంటూ కేంద్రానికి నివేదించింది కర్ణాటక ప్రభుత్వం. షెడ్యూల్ తెగలకు చదువులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా తగ్గించాలని ప్రతిపాదించింది. ఎస్సీ కమ్యూనిటీకి ప్రస్తుతం అందిస్తున్న 17% రిజర్వేషన్లలో లెఫ్ట్ షెడ్యూల్ కులాలకు 6%, రైట్ షెడ్యూల్ కులాలకు 5.5% రిజర్వేషన్లు కేటాయించింది. ఒఏ సదాశివ కమిషన్ అందించిన రిపోర్ట్ ఆధారంగా కోటాలో మార్పులు చేర్పులు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే...దీనిపై



బంజారా వర్గ ప్రజలు మండి పడుతున్నారు. ఈ మార్పులు చేయడం వల్ల తమకు వచ్చే రిజర్వేషన్ల వాటా తగ్గిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రతిపాదనలపై కాంగ్రెస్ మండి పడుతోంది. రాజ్యాంగం అన్ని వర్గాలకూ సమాన హక్కులు కల్పించిందని, వాటిని లాగేసుకుంటారా అంటూ ప్రశ్నిస్తోంది. బీజేపీ దేశాన్ని విడగొట్టాలని చూస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే...ఈ ప్రతిపాదనలను పక్కన పెట్టేస్తామని హామీ ఇచ్చింది. గతేడాది బెలగావిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 2సీ, 2డీ అనే రెండు కొత్త రిజర్వేషన్ కేటగిరీలను సృష్టించి ముస్లింలకు ఉన్న 4 శాతాన్ని వొక్కలిగ (2శాతం), లింగాయత్ (2 శాతం) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం కర్ణాటకలో షెడ్యూల్డ్ కులాల(ఎస్సీలు) రిజర్వేషన్ 15 నుంచి 17 శాతం, ఎస్టీల రిజర్వేషన్ 3 నుంచి 7 శాతానికి పెంచారు. “కోటా కేటగిరీలలో మార్పులను క్యాబినెట్ సబ్కమిటీ సిఫార్సు చేసింది మరియు మేము దానిని అమలు చేసాము” అని బొమ్మై తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com

# 'పొన్నియిన్ సెల్వన్'.. మార్చి 29న ఘనంగా ఆడియో, ట్రైలర్ లాంచ్ వేడుక



ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తోన్న విజువల్ వండర్ 'పొన్నియిన్ సెల్వన్ 2'. ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్స్‌పై సుభాస్కరన్, మణిరత్నం ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ఈ పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్ 1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వన్ 2 తెరకెక్కుతోంది. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఏప్రిల్ 28న వరల్డ్ వైడ్‌గా పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో 'పొన్నియిన్ సెల్వన్ 2' విడుదలవుతుంది.ప్రేమ, పగ, ప్రతీకారం, రాజకీయం, రాజ్యాధికారం, వీరత్వం..వంటి అంశాల చుట్టూ తిరిగే హిస్టారికల్ మూవీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బి.టి.ఎస్ వీడియో, ఆగనందే పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ట్రైలర్, ఆడియో లాంచ్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో మార్చి 29న ఘనంగా జరగనుంది. చిత్ర యూనిట్ సహా పలువురు స్టార్స్ ఈ వేడుకకి హాజరు కాబోతున్నారు. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది పొన్నియిన్ సెల్వన్2. విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'దసరా'తో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను. ఇది నా ప్రామిస్-నాని




నేచురల్ స్టార్ నాని మాసియస్ట్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'దసరా' కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. దసరా ట్రైలర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతూ సినిమాపై మరింత క్యురియాసిటీని పెంచింది. కీర్తి సురేష్ కథానాయికగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 30న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో అనంతపురంలో దసరా దూమ్ ధామ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని చాలా గ్రాండ్ గా నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఇన్ని రోజులు మిమ్మల్ని మెప్పించే మాస్ చూసి వుంటారు. దసరాతో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను. ఇది నా ప్రామిస్. కళ్ళల్లో చిన్న గ్లిట్టర్ తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్ పీరియన్స్ చేస్తారు. దసరా చాలా మనసుకు దగ్గరైనా సినిమా. ఏడాది కాలం పాటు దమ్ము ధూళి.. చాలా కష్టాలు పడి టీం అంతా హార్డ్ వర్క్ చేశాం. దసరా లాంటి గొప్ప ప్రాజెక్ట్ ని నిర్మించిన నిర్మాతలు సుధాకర్, శ్రీకాంత్ గారికి కృతజ్ఞతలు. నా ఫ్రండ్స్ పాత్రలు చేసిన నటులందరికీ థాంక్స్.ఈ సినిమా మన కెరీర్ లో స్పెషల్ మూవీగా నిలిచిపోతుంది. కాసర్ల శ్యాం గారు రాసిన ప్రతి పాట సంచలనం అవుతుంది. ఫైట్ మాస్టర్ సతీష్.. ఈ సినిమాతో ఆయన డేట్లు దొరకవు. దసరాలో యాక్షన్ వేరే లెవల్ లో చేశారు. సత్యన్ సూర్య, శ్రీకాంత్, సంతోష్ నారాయణ్ మీ అందరికీ పర్ఫెక్ట్ మూవీని ఇవ్వడానికి చివరి నిమిషం వరకూ కష్టపడుతున్నారు. వారు పడుతున్న కష్టం మార్చి 30న మీరు చూస్తారు. ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ గారు 22 ఎకరాల్లో వీర్లపల్లిని క్రియేట్ చేశారు. మీరు 30న థియేటర్ లో అడుగుపెట్టిన వెంటనే ఆ వూర్లోకి తీసుకెళ్ళిపోతాం. ఎడిటర్ నవీన్ క్రిస్ప్ గా ఎడిట్ చేశారు. సూరి పాత్రలో దీక్షిత్ అద్భుతంగా చేశాడు. సాయి కుమార్ గారు, సముద్రఖని గారు షైన్ టాం చాకో ఇలా అందరూ అద్భుతంగా చేశారు. నేను లోకల్ తర్వాత నేను కీర్తి కలిసి చేస్తే ఒక మెమరబుల్ సినిమా చేయాలని అనుకున్నాం. దసరా కి మించిన మెమరబుల్ మూవీ అంత ఈజీగా ఏ నటులకి దొరకదు. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్... వినయ్, హరి, శ్రీనాథ్, రోహిత్, రవి కుమార్, అర్జున్, యశ్వంత్మ్ వంశీ చిన్న రవి , రామ్ పవన్ మధు.. అందరికీ థాంక్స్. త్వరలోనే వీళ్ళంతా దర్శకులైపోవాలని కోరుకుంటున్నాను

# ఉదయ్ శంకర్, మేఘా ఆకాష్ ల కొత్త సినిమా ప్రారంభం




ప్రతిభావంతమైన నటుడిగా పేరు తెచ్చుకున్న ఉదయ్ శంకర్ హీరోగా కొత్త సినిమా హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ టెంపుల్ లో ప్రారంభం అయింది. మన్మోహన్ డైరెక్ట్ చేస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్ పై డాక్టర్ సౌజన్య ఆర్ అట్లూరి సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ముహూర్త షాట్ కు ముఖ్య అతిథులుగా వచ్చిన శ్రీరామ్ సార్ క్లాప్ కొట్టగా.. దినేష్ చౌదరి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సంధర్భంగా నటుడు మధునందన్ మాట్లాడుతూ.. శ్రీరామ్ మూవీస్ ప్రొడక్షన్ లో రెండో సినిమా స్టార్ట్ అయింది. నారాయణరావుగారు నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తోన్న మన్మోహన్ నా సొంత బ్రదర్. ఈ అవకాశం ఇచ్చిన నారాయణ రావుగారికి థ్యాంక్యూ. ఇదే బ్యానర్ లో మరోసారి ఉదయ్ హీరోగా నటిస్తుండటం హ్యాపీగా ఉంది. ఉదయ్ కి ఈ చిత్రం సూపర్ హిట్ ఇస్తుందని చెప్పగలను. ఎందుకంటే ఈ స్క్రిప్ట్ మొత్తం నేను చదివాను. అందుకే ఉదయ్ కి మంచి హిట్ ఇవ్వడంతో పాటు అతన్ని నెక్ట్స్ లీగ్ లోకి తీసుకువెళు తుందనుకుంటున్నాను. శ్రీ రామ్ మూవీస్ బ్యానర్ తో పాటు ఎంటైర్ టీమ్ కు ఆల్ ద బెస్ట్ ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటూ అందరికీ థ్యాంక్యూ..' అన్నారు.

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ భారీ పాన్ ఇండియా మూవీ 'గేమ్ చేంజర్'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం ఖీఅ15కి 'గేమ్ చేంజర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఎన్నో సూపర్ డూపర్ బ్లాక్ బస్టర్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈ మూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ అన్ కాంప్రమైజ్డ్‌గా అంచనాలకు ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు (మార్చి 27) సందర్భగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియోను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. మెగా పవర్‌స్టార్ రామ్ చణ్ పాన్ ఇండియా ఇమేజ్‌కు తగ్గ టైటిల్‌ను స్టార్ డైరెక్టర్ శంకర్ ఖరారు చేశారు. టైటిల్ రివీల్ అయిన సదరు వీడియో చూస్తే హీరో క్యారెక్టరైజేషన్ లార్జర్ దేన్ లైఫ్‌గా ట్రాన్స్‌ఫర్‌మేటివ్‌గా ఉందని తెలుస్తోంది. ఈరోజునే రామ్ చరణ్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేస్తున్నారు మేకర్స్.



# మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా 'సిఐ భారతి' షూటింగ్ ప్రారంభం

కింగ్ డమ్ మూవీస్ పతాకంపై ఘర్షణ శ్రీనివాస్ సమర్పణలో రమణారెడ్డి గడ్డం దర్శకత్వంలో విశాల పసునూరి నిర్మిస్తోన్న చిత్రం 'సిఐ భారతి'. నరేంద్ర, గరిమా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి స్క్రిప్ట్ అందజేశారు. నటుడు అలీ తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్ర దర్శకుడు రమణారెడ్డి గడ్డం మాట్లాడుతూ..."రొటీన్ కి భిన్నంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. సిఐ భారతి ఒక పవర్ ఫుల్ స్టోరి. మంత్రి మల్లా రెడ్డి గారు, నటుడు అలీ గారు మా చిత్రం ప్రారంభోత్సవానికి రావడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం ఆవులు పశుగ్రాసం లేక చెత్త కుప్పల దగ్గర పేపర్లు తినే పరిస్థితి చూస్తున్నాం. దీని గురించి మా చిత్రంలో ఒక ట్రాక్ పెట్టడం జరిగింది. మా సినిమా ద్వారా వచ్చే రిటర్న్స్ లో కొంత భాగం పశుగ్రాసం కోసం కేటాయిస్తాం. గతంలో నేను రెండు సినిమాలు చేశాను. ఇక మీదట కూడా కంటిన్యూగా సినిమాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నాను. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి సింగిల్ షెడ్యూల్ లో షూటింగ్ పూర్తి చేయనున్నాం" అన్నారు.



# మేఘాంశ్ శ్రీహరి నెం1 'మిస్టర్ బ్రహ్మ ఏంటి ఈ డ్రామా' గ్రాండ్ గా ప్రారంభం

మేఘాంశ్ శ్రీహరి, రియా సచ్‌దేవ ప్రధాన పాత్రలలో నూతన దర్శకుడు జి. భవానీ శంకర్ దర్శకత్వంలో ౦2 పిక్చర్స్ బ్యానర్ పై సంధ్యా రాణి, స్వరూప రాణి నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ బ్రహ్మ ఏంటి ఈ డ్రామా ?' ఈ రోజు ఈ చిత్రంప్రారంభోత్సవ కార్యక్రమం గ్రాండ్ గా జరిగింది. హీరో మంచు మనోజ్ క్లాప్ కొట్టగా, చోటా కె నాయుడు కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు బాబీ కొల్లి గౌరవ దర్శకత్వం వహించారు. మంచు మనోజ్, బాబీ కొల్లి , చోటా కె నాయుడు టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు.



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950